తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : [illegible]

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
27 మార్చి 2025
సంపుటి : 272
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ పరీక్షా ఫలితాలు

- మూల్యాంకనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లు
- ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈఏపీసెట్ పరీక్షలు ప్రారంభం

హైదరాబాద్, తరంగాలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల పరీక్షలు మంగళవారం (మార్చి 25)తో ముగిశాయి. ప్రధాన సబ్జెక్టు పరీక్షలు మార్చి 20వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఇంటర్మీడియట్

-మిగతా 2 లో

# నేరాలపై కఠినంగా ఉంటాం

### బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్



- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టసవరణకు బిల్లు
- ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- శాంతిభద్రతలపై కొందరు అడ్డగోలు వ్యాఖ్యలు
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

హైదరాబాద్ తరంగాలు

బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు.

-మిగతా 2 లో



## రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

### 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం



- త్వరలోనే కార్డుదారులకు మరిన్ని నిత్యావసర సరుకులు
- మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు
- తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం
- అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, తరంగాలు

రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుదారులతో కలసి అందరికీ దీనిని వర్తింప చేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా

-మిగతా 2 లో



## కేటీఆర్ వర్సెస్ భట్టి

- అసెంబ్లీలో వాడీవేడిగా మాటల యుద్ధం
- కమీషన్ లేనిదే పనులు కావడం లేదంటూ కేటీఆర్ ఆరోపణలు
- నిరూపించకపోతే.. క్షమాపణలు చెప్పాలని భట్టి డిమాండ్

హైదరాబాద్, తరంగాలు

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పదోరోజు వాడీవేడిగా కొనసాగింది. పలు అంశాలపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం నడిచింది. ప్రభుత్వ పెద్దలు 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ..

-మిగతా 2 లో



## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

-స్పీకర్ సభ నడిపే తీరు ఇది కాదు
-మీడియాతో విపక్షనేత రాహుల్

న్యూఢిల్లీ, తరంగాలు

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. రాహుల్ గాంధీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ..

-మిగతా 2 లో



## కాళేశ్వరం ఎలావినియోగించాలో చూపిస్తాం

- చేతకాకపోతే తప్పుకోవడం మేలు
- దోచుకోవడం..దాచుకోవడం కాంగ్రెస్ నైజం
- ఎండిన పంటపొలాలను పరిశీలించిన జగదీష్ రెడ్డి

సూర్యాపేట, తరంగాలు

కాంగ్రెస్ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి ఏమి లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శించారు. బుధవారం చివ్వెంల మండలం మొగ్గాయగూడెంలో ఎండిపోయిన పంట పొలాలను బీఆర్ఎస్ నేతలతో కలిసి జగదీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సోయిలేకుండా ప్రవర్తిస్తోందని

-మిగతా 2 లో

## తెలంగాణలో నిరుద్యోగులకు వరంగా యువ వికాసం

### వందశాతం రాయితీతో రూ. 50 వేల యూనిట్లు




హైదరాబాద్, తరంగాలు

తెలంగాణ రాష్ట్రంలో యువ వికాసం పథకం నిరుద్యోగులకు వరంగా మారింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు ప్రత్యేకంగా ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. యువతకు స్వయం ఉపాధి కోసం సహాయం చేయడానికి ప్రభుత్వం వివిధ చర్యలను అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ జనాభా ప్రాతిపదికన యూనిట్లు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

-మిగతా 2 లో



## భూ భారతి పై వాడీవేడి చర్చ

### ధరణి పేరుతో బీఆర్ఎస్ దగా చేసింది

- భూ భారతి కాదు..భూ హారతి అన్న పల్లా
- అందుకే ధరణిని బంగాళాఖాతంలోకి విసిరాం
- పల్లా వ్యాఖ్యలకు భట్టి ఘాటు సమాధానం
- వచ్చే ఎన్నికల్లో ధరణితో వెళ్లాలని పొంగులేటి సవాల్

హైదరాబాద్, తరంగాలు

తెలంగాణ అసెంబ్లీలో 'భూ భారతి'పై వాడీవేడి చర్చ జరిగింది. భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా

-మిగతా 2 లో

# నేరాలపై కఠినంగా ఉంటాం

(మొదటి తరువాయి)

అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేదం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ళ చిన్నారిని దారుణంగా హత్య చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచిదనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఏక్కడైన గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. విమర్శల జోలికి పోను.. ఆన్‌లైన్ రమ్మి.. బెట్టింగులపై కఠినంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వచ్చే సమావేశాల్లో ఆ÷-లనైన్ బెట్టింగులుపై చట్ట సవరణ చేస్తామన్నారు. గుట్కా నిషేధిత పదార్థాలు మార్కెట్లో కి వచ్చాయి. వీటిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని పిలిచి విచారిస్తున్నాము. దానితో పరిష్కారం కాదు. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు.. బాధ్యులను కూడా విచారించాలన్నారు. దీనికోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీ-o వేస్తున్నాం. ప్రకటనలు చేసినా.. నిర్వహణలో భాగస్వామ్యం ఉన్న.. కఠినంగా వ్యవహారం ఉంటుందని సభలో సిఎం రేవంత్ ప్రకటించారు. నేరాలు చెప్పి జరగవు. నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటుంది ప్రభుత్వం. న్యాయవాదుల హత్య.. వెటర్నరీ డాక్టర్ హత్యలు గతంలో చూశాం. నడి బజారులో న్యాయవాదులను చంపిన వారిపై సీబీఐ విచారణకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సుప్రీం కోర్టుకు చెప్పినట్లు వెల్లడించారు. ఆరేళ్ల అమ్మాయిని సైదాబాద్ లో చంపితే అనాడు సర్కార్ పట్టించుకోలేదు. జూబ్లీహిల్స్ లో మైనర్ బాలిక రేప్ కేసు.. దాంట్లో బీఆర్ఎస్ నాయకుడు ముద్దాయి. మాజీమంత్రి కొడుకుపై ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఘటనల్లోని బాధితుల పట్ల సానుభూతితో ఉండాలి. కానీ ప్రతిపక్షం.. ప్రభుత్వమే చేయిస్తుంది అన్నట్టు మాట్లాడు తున్నారు అని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇకపోతే ధరల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కడుపునిండా విషం పెట్టుకొని ఎందుకు మాట్లాడుతారని ఘాటుగా స్పందించారు. గతంలో జానారెడ్డి.. విపక్ష నేతగా ప్రభుత్వానికి సహకరించారు. జానారెడ్డి నెలకొల్పిన సంప్రదాయాన్ని ఎందుకని కొనసాగించరని అన్నారు. ఎన్నికలు ఎప్పుడో 2029లో వస్తాయి.. మీరు కోరుకున్నంతమాత్రాన ఇప్పుడే రావు. భారాస ముఖ్యనేతలు ఇద్దరు పోటీపడి మరీ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ ఇద్దరి పోటీతో మాకు తలనొప్పి వస్తోంది. నేను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటాను. గజ్వేల్ ఎమ్మెల్యే నా దగ్గరకు వచ్చినా మనస్ఫూర్తిగా సహకరిస్తాను. పద్మారావు వచ్చారు.. కొన్ని నియోజకవర్గ పనులు అడిగారు. అక్కడికక్కడే ఇచ్చేశా. విపక్ష ఎమ్మెల్యేలు వచ్చినా పనులు చేసి పెడుతున్నాను అని సీఎం పేర్కొన్నారు.మాకు తరతమ భేదాలు లేవని, పార్టీలకు అతీతంగా అభివృద్దికి సహకరిస్తామని అన్నారు.

# కేటీఆర్ వర్సెస్ భట్టి

(మొదటి తరువాయి)

స్వయంగా కాంగ్రెస్ నేతలే మాట్లాడుకుంటున్నారంటూ అసెంబ్లీ వేదికగా కేటీఆర్ కామెంట్ చేశారు. అయితే.. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం కమీషన్లు తీసుకుంటున్నట్టు నిరూపించాలంటూ కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ చేశారు. నిరూపించలేకపోతే కేటీఆర్ క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేశారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ భట్టి హెచ్చరించారు. దోచుకుంది మీరు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరే అంటూ బీఆర్ఎస్ నేతలపై భట్టి మండిపడ్డారు. కాగా.. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యుల ఆందోళన నేపథ్యంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. ధరణి, భూ భారతిపై కూడా తెలంగాణ అసెంబ్లీలో రచ్చ జరిగింది. ధరణిపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇంకా అదే చట్టాన్ని అమలుచేస్తున్నారు. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు జరుగుతుందని.. పైగా ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతిలో అనేక లోపాలు ఉన్నాయన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి. ఈ వ్యాఖ్యల పట్ల అధికార పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ధరణి ఓ దుర్మార్గమైన చట్టమంటూ డిప్యూటీ సీఎం భట్టి మండిపడ్డారు. పార్ట్-బీ పేరుతో భూములు దోచుకున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉద్యమాలతో వచ్చిన చట్టాలను ఒక్క కలంపోటుతో వెనక్కు తీసుకెళ్లారు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని ఎన్నికల్లో చెప్పాం .. చెప్పినట్టుగానే భూ భారతిని తీసుకొచ్చామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

(మొదటి తరువాయి)

సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు- ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని.. ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శాసనసభ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం 8వ ప్రపంచ వింత అని పెయిడ్ ప్రచారం చేయించారని దుయ్యబట్టారు. ఆ ప్రాజెక్టుకు కేసీఆరే ఇంజినీర్ కావడం దౌర్భాగ్యమని అన్నారు. లూజ్ సాయిల్, లూజ్ ఫౌండేషన్ మీద కాళేశ్వరాన్ని నిర్మించడం పెద్ద తప్పు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్, హరీశ్‌రావును క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టి శీల పరీక్షను నిరూపించుకోవాలని పాల్వాయి హరీశ్ వ్యాఖ్యానించారు.కమిషన్ కె అంటే కాళేశ్వరం, కరెంటు కొనుగోళ్లు, కాకతీయ అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చురకలంటించారు. శాసన సభలో నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికి లాబీలోకి వెళ్లి నిరసన తెలపడం సరికాదని ధ్వజమెత్తారు. సభ జరుగుతున్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధమని, లాబీల్లో ఫొటోలు తీసిన బిఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్షల్స్‌పై బిఆర్ఎస్ సభ్యులు దౌర్జన్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. అవినీతి, అక్రమాలతోనే బిఆర్ఎస్‌ను ప్రజలు అక్కడ కూర్చోబెట్టారని, బిఆర్ఎస్ నేత కవిత లిక్కర్ స్కామ్ చేయడంతోనే ఢిల్లీలో ప్రభుత్వం పోయిందని ఎద్దేవా చేశారు. సభలో బిఆర్ఎస్ కావాలని హంగామా చేసిందని, కావాలని లాబీల్లోకి వెళ్లి షో చేశారని దుయ్యబట్టారు.

# భూ భారతి పై వాడీవేడి చర్చ

(మొదటి తరువాయి)

రాజేశ్వర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విపక్ష బిఆర్ఎస్ ఆరోపణలను అధికార పక్షం ఘాటుగా తిప్పికొట్టింది. ధరణి పేరుతో ప్రజల భూములను లాక్కున్న దుర్మార్గాలను అడ్డుకున్నామని తెలిపింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టం ధరణి అని భట్టి విక్రమార్క అన్నారు. ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని.. అలానే చేశామని చెప్పారు. ధరణిపై ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతకుముందు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది భూ భారతి కాదని.. భూ హారతి అని ఆరోపించారు. జమాబందీ పేరుతో ప్రభుత్వం మరో దుకాణం తెరిచిందని విమర్శించారు. ఇప్పుడు జమాబందీ ఎందుకో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. దున్నేవాడిదే భూమి అనేది సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూములపై హక్కులు కల్పించిదన్నారు. కానీ బిఆర్ఎస్ ధరణిపేరుతో సామాన్యుల భూములను కాజేసిందని అన్నారు. వారికి భూమిపై హక్కులు లేకుండా చేసేందుకు ధరణిని తీసుకుని వచ్చారని, ఎందరో భూములు మాయమయ్యాయని అన్నారు. అందుకే ధరణిని బంగాళాఖాతం లో వేస్తామని చెప్పాం.. వేసి చూపామని అన్నారు. అందుకు ప్రత్యమ్నాయంగా 'భూ భారతి' పేరిట కొత్త చట్టం తీసుకొచ్చి ప్రజలకు రక్షణ కల్పించామని అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేయాలనే ప్రజలకు మాకు అధికారం కట్టబెట్టారని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పల్లా వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ధరణి వద్దని ఓటుతో ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. అన్ని వర్గాలతో చర్చించాకే భూభారతి తెచ్చామని అన్నారు. భూభారతి కాన్సెప్ట్ తో ఈసారి ఎన్నికలకు వెళ్తామని.. ధరణి కాన్సెప్ట్ తో బీఆర్ఎస్ నేతలు ఎన్నికలకు రాగలరా అంటూ మంత్రి పొంగులేటి సవాల్ విసిరారు. ప్రజలు ఎవరికి మద్దతు ఇస్తారో చూద్దామని అన్నారు. బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. వీఆర్ఏ వ్యవస్థను మళ్ళీ తీసుకొస్తామని.. వీఆర్ఏలు కావాలని ప్రజలు అడుగుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని మండిపడ్డారు పొంగులేటి. అసత్యాన్ని సత్యం చేసేందుకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భారాస ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే ఆ పార్టీని ఓడించారు. వీఆర్ఏ, వీఆర్వోలపై గత ప్రభుత్వం ఏవిధంగా ప్రేమ చూపించిందో అందరికీ తెలుసు.

# ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ పరీక్షా ఫలితాలు

(మొదటి తరువాయి)

పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమవగా మార్చి 25తో అన్ని పరీక్షలు ముగిశాయి. తొలుత కొన్ని ప్రశ్నపత్రాల్లో తప్పులు దొర్లడంతో హాల్‌చల్ చేసినా ఆ తర్వాత సజావుగానే పరీక్షలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు పరీక్షలు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు రాశారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో అక్కడక్కడా కొందరు విద్యార్థులు కాపీ కొడుతూ డీబార్ అయినప్పటికీ సింహభాగం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఇక ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లల్లో నిర్వహిస్తున్నారు. మార్చి 19 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. మూల్యాంకనం అనంతరం ఇంటర్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ నెలాఖరులోపు విడుదల చేసే లక్ష్యంతో అధికారులున్నారు. ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈఏపీసెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అందువల్ల ఆ పరీక్ష ప్రారంభానికి కనీసం రెండు మూడు రోజుల ముందుగానే ఫలితాలు వెల్లడించాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. అంటే ఏప్రిల్ నాలుగో వారంలో ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉంది. గతేడాది మార్చి 19వ తేదీకి పరీక్షలన్నీ పూర్తికాగా, ఏప్రిల్ 24న ఫలితాలు విడుదల చేశారు. ఈసారి కూడా ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు వెల్లడించాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

(మొదటి తరువాయి)

'సభలో ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని స్పీకర్‌ని ఎన్నిసార్లు అభ్యర్థించినా.. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదు. సభను నడిపే పద్ధతి ఇది కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు? నేను మాట్లాడేందుకు లేచి నిలబడడానికి ప్రయత్నించినప్పుడల్లా ఆయన లేచి వెళ్లిపోతున్నారు. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షసభ్యులకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలో అది చెప్పనివ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి మోడీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ స్పీకర్ నాకు ఆ అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో నిరుద్యోగులకు వరంగా యువ వికాసం

(మొదటి తరువాయి)

ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను కలెక్టర్లు మండలాలు, సంక్షేమ వర్గాల జనాభా ఆధారంగా యూనిట్లు మంజూరు చేయనున్నారు. రూ.50 వేల విలువైన యూనిట్లకు 100 శాతం రాయితీ కల్పిస్తారు. ఈ పథకం విధివిధానాలను ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా అర్హులైన యువత దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విధివిధానాలు ఇలా ఉన్నాయి. కుటుంబం నుంచి ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. మొత్తం యూనిట్లలో 25 శాతం మహిళలకు.. దీనిలో వితంతు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు ఉంటాయి. తెలంగాణ ఉద్యమం, ఎస్సీ వర్గీకరణ పోరాటంలో పాల్గొన్నవారికి.. స్వయం ఉపాధిలో నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. దరఖాస్తు ఫారమ్‌ను పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసి.. సంబంధిత పత్రాలను జతచేసి మున్సిపల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేయాలి. ఇటువంటి పథకాల ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించబడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షల రూపాయల కుటుంబ ఆదాయం, పట్టణాల్లో 2 లక్షల రూపాయల ఆదాయం ఉన్న వారు ఈ పథకంలో భాగస్వామి కావచ్చు. దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు కొన్ని ముఖ్యమైన పత్రాలు జతచేయాలి. వాటిలో రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం అందజేయాలి.

# కాళేశ్వరం ఎలావినియోగించాలో చూపిస్తాం

(మొదటి తరువాయి)

అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ తీసుకున్నడు.. కానీ దానిపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని విమర్శించారు. పాలన చేతగాక పోతే మాకు అప్పగించండి.. కాళేశ్వరం నీటిని ఏ విధంగా విడుదల చేయాలో చేసి చూపిస్తామని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కేసీఆర్ అద్భుతమైన ప్రణాళికతో తెలంగాణను భారతదేశంలోనే నెంబర్ వన్‌గా చేశాడని.. కాంగ్రెస్ వచ్చాక ఆర్థిక రంగం మొత్తం కుదేలై వెనకబడే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. ఈ ఏడాది ప్రజల ఖజానాకు రావాలసిన రూ.15 వేల కోట్ల డబ్బులు మీ జేబుల్లోకి పోయిందని స్పష్టంగా అర్థమవు తుందని ఆరోపించారు. తెలంగాణ కోసం కేసీఆర్ పడ్డ పదేళ్ల కష్టం నామరూపల్లె లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏండ్లలో అభివృద్ధి చేసి చూపిస్తే సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ తెలంగాణను నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రభుత్వం సాగునీరు ఇస్తే కొన్ని పొలాలైనా చేతికొచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రైతులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం.. చివరి పంటకు సాగుకైన నీటిని విడుదల చేయాలన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి సప్తమ బ్రహ్మోత్సవాలు.





**-చక్రస్నానం పూర్ణహుతి గరుడ వాహన సేవ ధ్వజారోహణ పవళింపు సేవ.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 26 తరంగాలు:**
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని శ్రీరామాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి సప్త బ్రహ్మ ఉత్సవాల సందర్భంగా నిన్న అలివేలుమంగా పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా మంగళవారం సాయంత్రం ఏడు గంటల 30 నిమిషములకు శుభ ముహూర్తాన శ్రీ అలివేలుమంగా, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఉత్సవం అంగరంగ వైభవంగా పురోహితుల మంత్రోచ్ఛారణల తో మొదలై సన్నాయి వాయిద్యాల



,అశేష భక్తుల మధ్య కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణోత్సవంలో నగర ప్రముఖులు దంపతులు కళ్యాణంలో కూర్చొని స్వామివారి కృపాకటాక్షాలు పొందినారు. ఈ కళ్యాణాన్ని బ్రహ్మశ్రీ గుడి రాధాకృష్ణమూర్తి పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ఎంవీ కృష్ణ ప్రసాద్ హెచ్ శ్రీ వాచవ్ అగ్నిహోత్రం మిథున్ బాబు నిర్వహించినారు. ఈ కళ్యాణంలో మహిళలు అత్యధికంగా పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించినారు. బుధవారం ఉదయం విష్వక్సేన పూజ పుణ్యాహవాచనం నిత్య హెూమం బలిహరణ అవబ్రదోత్సవం చక్రస్నానం పూర్ణాహుతి నిర్వహించినారు ఈ కార్యక్రమంలో దంపతులు భక్తులు చక్రసస్నానంలో భాగంగా అర్చకులు భక్తులు పాల్గొని రంగులు చల్లుకొని చక్రస్నానంలో పాల్గొన్నారు. తదనంతరం పూర్ణాహుతి నిర్వహించినారు. సాయంత్రం స్వామివారికి గరుడ వాహన సేవ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పురవీధుల్లో మహిళలు కోలాటం చేస్తూ భక్తి పాటలతో నిర్వహించారు. ఈ కళ్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సోమేశ్వర రావు చిత్రపటానికి నివాళులర్పించిన...

**కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**



**ఐనవోలు, మార్చి 26,తరంగాలు :**
మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర రావు చిత్రపటానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర రావు ఇటీవల మృతి చెందాడు. బుధవారం వారి దశదిన కర్మ కార్యక్రమానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై సోమేశ్వర రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరితో పాటు గ్రేటర్ వరంగల్ మాజీ డిప్యూటి మేయర్ కక్కె సారయ్య, సిలువేరు కుమారస్వామి, కరిమిల్ల సంపత్ రావు, భూషబోయిన సంపత్ యాదవ్,కరిమిల్ల వేంకటేశ్వర రావు,రాజి రెడ్డి,వెంకట్ రెడ్డి, రవి,సుధాకర్ రావు,ప్రభాకర్, నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 26 తరంగాలు:**
హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకముగా కలిసిన హెడ్ కానిస్టేబుల్ మద్దిని రమేష్.1992 బ్యాచ్ లో ఏ.ఆర్ కానిస్టేబుల్ గా భర్తీ అయి పోలీస్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తు హెడ్ కానిస్టేబుల్ పాదోన్నతి పొంది. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ నీ మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రస్తుతం జిల్లా ఎస్పీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తునారు.

# హైదరాబాదులో జరుగు అందాల పోటీలను రద్దు చేయాలి.

**-పిఓడబ్ల్యూ డిమాండ్.**




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 26 తరంగాలు:**
హైదరాబాదులో జరుగు 72 వ ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం గృహ లక్ష్మీ పథకం కింద నెలకు 2500 రూపాయలు చెల్లించాలని మహిళపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు హత్యలను అరికట్టాలని తదితర డిమాండ్లతో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో మహబూబాబాద్ తహసిల్దారు కార్యాలయం ముందు ధర్నా అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది. కార్యక్రమం ఉద్దేశించి పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గుజ్జు కృష్ణవేణి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళలపై దాడులు అత్యాచారాలు, హత్యలు నిమిషానికి ఒకటి జరుగుతున్న వాటిని నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారు వాటికి గల కారణాలను అరికట్ట కుండా అందాల పోటీలు నిర్వహించడం సిగ్గుచేటని మహిళలను నేటికీ ప్రభుత్వాలు అంగడి సరుకుగా నే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందాల పోటీల పేరుతో హైదరాబాదులో వ్యాపార లాభం కోసం చూడకుండా పోటీలను రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు కల్పన మునీత జ్యోతి పద్మ స్వప్న మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మోటివేషన్ స్పీకర్ ట్రైనర్ గా సర్టిఫికెట్ అందుకున్న మీసాల రాజయ్య



**ఆలేరు ఆర్సీ, మార్చి26(తరంగాలు):**
సికింద్రాబాద్ హెరీటల్ మినేర్వా గ్రాండ్ లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తుల నైపుణ్యతకు సంబంధించి రెండు రోజుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు, ప్రెసిడెంట్ రామచంద్రుడు, వైస్ ప్రెసిడెంట్ మాధవి, సినిమా యాక్టర్ ప్రదీప్ పాల్గొనడం జరిగింది. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని చొల్లేరు గ్రామానికి చెందిన మీసాల రాజయ్య మోటకొండూరు మండలంలో సెయింట్ పీటర్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. అద్భుతంగా ప్రతిభ కనబరిచిన ఆయనకు యాక్టర్ ప్రదీప్ కుమార్, గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా మోటివేషనల్ స్పీకర్ ట్రైనర్ గా ప్రశంస పత్రం అందించారు. ఈ సందర్భంగా రాజయ్యని ప్రశంసిస్తూ ఆయన యొక్క సేవలు విద్యార్థులకు సమాజానికి చాలా అవసరం అని అదేవిధంగా తన నైపుణ్యం ద్వారా సమాజంలో అవగాహన పెంచాలని చెప్పారు. రాజయ్య యొక్క ప్రతిభ వల్ల ఆ ట్రైనింగ్ లో ఆయనకు మొదటి స్థానం రావడం గర్వకారణమని అభినందించారు.

## కామ్రేడ్ బోమ్మగాని

# ధర్మ బిక్షం వర్ధంతి



**ఆలేరు ఆర్సీ, మార్చి 26(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున కీ.శే క్రామేడ్ బోమ్మగాని ధర్మ బిక్షం వర్ధంతి సందర్భంగా జిల్లా రైతు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీశైలం కురుమ, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ, టీజేయూ మండల గౌరవ అధ్యక్షుడు నోముల రవిందర్ రెడ్డిలు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో మాట్లాడుతూ ధర్మ బిక్షం 'దున్నేవాడికే భూమి'తోపాటు 'గీసే వానికే చెట్టు' అనే నినాదమిచ్చి గీత కార్మికుల సంక్షేమానికి కృషిచేసిన మహనీయులు,ప్రజల మనిషి, స్వాతంత్ర్య సమరయోధులు, గొప్ప కమ్యూనిస్టు నాయకులు, తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులు, అహర్నిశలు తన చివరి శ్వాస వరకు ప్రజల అభ్యున్నతి కోసం నిర్విరామంగా కృషి చేసి, భవిష్యత్ తరాలకు గొప్ప మార్గదర్శిగా నిలిచిన మహనీయులు క్రామేడ్ బోమ్మగాని ధర్మ బిక్షం.వారి వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు

# గో సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**తెలంగాణ గోసేవ విభాగం ఇంచార్జ్ జగన్మోహన్ చారి**

**-కోటగుళ్ళు గోశాల సందర్శన**



**గణపురం,మార్చి 26 (తరంగాలు):**
గో సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని తెలంగాణ గోసేవ విభాగం ఇంచార్జ్ జగన్మోహన్ చారి భూపాలపల్లి, ములుగు గో సేవ ఇంచార్జ్ బెల్లపుకొండ సదాశివరెడ్డి లు అన్నారు. బుధవారం కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ప్రాంగణంలోని గోశాలను వారు సందర్శించారు. గోశాల నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోసంరక్షణలో భాగంగా మండలంలోని పరుశురాంపల్లి రైతులతో సమావేశం నిర్వహించిన అనంతరం కోటగుళ్ళు గోశాలను సందర్శించడం జరిగిందన్నారు. మానవాళికి ఎంతో మేలు చేసే గోవులను ప్రతి ఇంటిలోనూ బాధ్యతగా పెంచాలన్నారు. ముఖ్యంగా గోవులు కభేలాలకు తరలకుండా అక్రమ రవాణాను నియంత్రించాలన్నారు. ప్రతి గ్రామంలో గోరక్షక బృందాలను తయారు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గో సంరక్షణపై గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. కోటగుళ్ళు గోశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట రైతు తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

## ధర్మ బిక్షం గౌడ్14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన రాయిపల్లి సర్దార్ సర్వాయి పాపన్న కల్లగీతకార్మీక సంఘం



**ఆలేరు ఆర్సీ, మార్చి26(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామంలో బుధవారం రోజున సర్దార్ సర్వాయి పాపన్న కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షంకి ఘనంగా నివాళులు సర్దార్ సర్వాయి పాపన్న కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడు,పెద్ద గౌడు పరకాల భాస్కర్ గౌడ్, పంజాల సత్తయ్య గౌడ్,సొసైటీ అధ్యక్షులు కృష్ణ ముద్దసాన అంజయ్య గౌడ్, ముద్దసాని నరసయ్య గౌడ్, ఎట్టయ్య గౌడ్, సుదగాని సత్తయ్య గౌడ్,సుదగాని శ్రీనివాస్ గౌడు, ముద్దసాని చిన్న మల్లయ్య గౌడ్, కీర్తిశేషులు కామ్రేడ్ ధర్మ బిక్షం 14వ వర్ధంతి సందర్భంగా రాయిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.

# రాజాపేట నూతన తహసిల్దార్‌గా అనిత



**ఆలేరు ఆర్సీ, మార్చి26(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలానికి నూతన తహసీల్దార్ గా అనిత బాధ్యతలు స్వీకరించినారు. కార్యాలయం ఉద్యోగుల తహసీల్దార్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారికి తమతమ విధులను సక్రమంగా సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు.

## ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ పాండరిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, మార్చి26 (తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మాజీ జడ్పీటీసీ ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ జడ్పీ వైఎస్ చైర్మన్ గడ్డమిది పాండరిని హైదరాబాద్ లో ఇటివల ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్,ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ జడ్పీటీసీ బిఆర్ఎస్ జిల్లా నాయకులు మందడీ రామకృష్ణ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పి హెచ్ సి కి వాటర్ ఫిల్టర్ బహుకరణ





**ఆలేరు ఆర్సీ, మార్చి26 (తరంగాలు):** కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాటర్ ఫిల్టర్ బహుకరణ చేసి మోటకొండూరు ఎస్ ఐ నాగుల ఉపేందర్ చేతుల మీదుగా ప్రారంభం చేయించారు. ఈ సందర్భంగా చంద్రకళ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మంచినీటి సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో వాటర్ ఫిల్టర్ బహుకరణ చేసినట్లు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా వైద్యాదికారి డాక్టర్ విజయ్ మాట్లాడుతూ కంది పౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యులు, రోగుల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ బహుకరణ చేసిన చంద్రకళ వెంకట్ రాంరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, మోజేస్,ఎస్ ఐ ఉపేందర్, హెచ్ ఈ వో నర్సింహ, హెచ్ ఎస్ అంజూమ్, నర్సింగ్ అపిసర్ కవిత, ఎమ్ పి హెచ్ ఏ ఎస్ సుభాషిణి, యాకయ్య, ఎల్టి , ఎల్డిసీ సురేష్, సందీప్, డ్రైవర్ సురేష్,ఆశాలు జయమ్మ, అయిలమ్మ, మహాలక్ష్మి,మమత పోలీసు సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లచ్చిరాం నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**ఆలేరు ఆర్సీ, మార్చి 26(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం బిల్యాతండా గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గుగలోతు లచ్చిరాం నాయక్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని మరియు గుగలోతు సుశీల వారి కుటుంబాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించినారు. వీరితోపాటు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు నిరసనగా యాదగిరిగుట్టలో బిజెపి ర్యాలీ ధర్నా









**ఆలేరు ఆర్సీ, మార్చి26(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బుధవారం రోజున యాదగిరిగుట్ట పట్టణంలో బిజెపి అక్రమ కేసులకు నిరసనగా ర్యాలీ నిర్వహించి బస్టాండ్ దగ్గర ధర్నా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు నియోజవర్గంలో రాచరిక పాలన నడుస్తుంది. ఎందుకంటే మొన్న పట్టణ బిజెపి అధ్యక్షుడు మీడియా సమావేశంలో ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్లు వ్యాపారస్తుల నుండి డబ్బులు వసూలు చేసినట్టు అవినీతి గురించి ప్రశ్నించి స్థానిక ఎమ్మెల్యేని వివరణ కోరగా ప్రవీణ్ మీద అక్రమంగా కేసులు బనాయించినారు అంటే వాక్ స్వాతంత్ర స్వేచ్ఛ ప్రతిపక్ష నాయకులకు లేదా దాంతోపాటు కాంగ్రెస్ నాయకులు కూడా ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు వారి పైన ఎలాంటి కేసులు పెట్టకుండా ద్వంద వైఖరిని అవలంబిస్తున్నారు. చేసిన ఆరోపణలను తప్పు అని నిరూపించే దమ్ము లేక ఇలాంటి పిరికి చర్యలకు పాల్పడుతున్నారు.కేసులకు వెనక్కి తగ్గేది లేదు. ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి. వెనక్కి తగ్గేది లేదు. మీరు హింస చేస్తా అంటే మేమేం చేతులు కట్టుకొని కూర్చోలేదు. ఖబర్దార్ కాంగ్రెస్ నాయకులరా! ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడండి! మీ ఆగడాలకు, దౌర్జన్యాలను ప్రజలు సీరియస్ గా గమనిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు తమ వైఖరిని మార్చుకోకపోతే అదే ప్రజలు రానున్న రోజుల్లో కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరిస్తున్నాం.వచ్చే ఎన్నికల్లో మీ అవినీతి నీ ఎండగట్టి ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని బిజెపి దమ్ము ఏంటో చూపిస్తాం .

# మోటకొండూర్ లో ఘనంగా బోమ్మగాని ధర్మ బిక్షం14వ వర్ధంతి



**ఆలేరు ఆర్సీ,మార్చి26(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో బొమ్మగాని ధర్మం బిక్షం 14వ వర్ధంతి సందర్భంగా గీతా పనివారల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం పాల్గొని కామ్రేడ్ ధర్మాభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ బొమ్మ గాని భిక్షం తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక పోరాటాలు చేసి దున్నేవానికి భూమి నినాదంతో పేద ప్రజలకు భూస్వాముల దగ్గర నుండి వేలాది ఎకరాల భూమిని పంచిన నాయకుడు మన ధర్మ బిక్షం. అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకునిగా ఎదిగి నకిరేకల్ ఎమ్మెల్యేగా రెండుసార్లు నల్లగొండ పార్లమెంటు సభ్యునిగా గెలపొంది గీత పని వారి సంఘం వ్యవస్థాపక నాయకుడిగా బిక్షం గీతా పని వారల సంఘం ఏర్పాటు చేసి ఎక్కిన వారిదే తాడిచెట్టు అని నినాదంతో తాడుపై నుండి ప్రమాదం వశాత్తు జారిపడిన వారికి ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని దానితోపాటు గీతా పని వారి నాయకులకు 50 సంవత్సరాలకే వృద్ధాప్యం పెంచిన ఇవ్వాలని రాష్ట్రంలో నీరా పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఎన్నో ఉద్యమాలు నడిపిన మహా నాయకుడు ధర్మం భిక్షం. రెండోసారి నలగొండ పార్లమెంటులో పోటీ చేసినప్పుడు 486 గుర్తుల్లో ధర్మా బిక్షం గుర్తు కంకి కొడవలి గుర్తునివెతికి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజల నాయకుడు ప్రజల మనిషి ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు సుప్రసిద్ధుడు కమ్యూనిస్టు నాయకుడు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు గీతాపనివారల సంఘం నిర్మాత ప్రజల మనిషి బొమ్మగాని ధర్మం బిక్షం అని కోనియాడారు. ఈ కార్యక్రమంలో గీతా పనివారల సంఘం నాయకులు గాజుల వెంకటేశం, బోలగాని లక్ష్మీనారాయణ, తాళ్లపల్లి వెంకటయ్య, కారుపోతుల సత్యనారాయణ, దూడల కొమరయ్య, సీసా ఇస్తారి, సీసా రాములు,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# డికాల్బ్ 9217 మొక్కజొన్న కంకులతో అధిక దిగుబడి

**-ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించిన మాజీ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు**



**పరకాల ప్రతినిధి మార్చి 26 తరంగాలు** బాయర్ కంపెనీ వారి డికాల్బ్ 9217 మొక్కజొన్న కంకులతో అధిక దిగుబడి సాధించవచ్చని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో అధిక దిగుబడిని ఇచ్చే బాయర్ కంపెనీ డికాల్బ్ 9217 కంకులతో ప్రదర్శన క్షేత్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ మొక్కజొన్న పంట అధిక వర్షాలకు తట్టుకొని కింద పడకుండా ఉంటుందని అన్నారు. వరంగల్ రీజినల్ మేనేజర్ టి. అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అందుబాటులో ఉన్న ఈ విత్తనాన్ని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఇతర మొక్కజొన్న కంపెనీల రకాలతో పోలిస్తే ఇది మేలైనదని అన్నారు. బాయిర్ కంపెనీ ప్రతినిధులు మార్కెటింగ్ ఛాంపియన్ పి.నారాయణ రెడ్డి, వరంగల్ జిల్లా మేనేజర్లు సతీష్, శివేష్ లు మాట్లాడుతూ సన్నని బెండు, పొడవాటి కంకి కలిగి ఉండి, బెండు కొన వరకు గింజలు ఉండి, రైతులకు లాభసాటిగా ఉంటుందన్నారు. అలాగే రెండు రకాల వేరు వ్యవస్థల గురించి వివరించారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు 200 మంది డీలర్లు, వివిధ గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డికాల్బ్ 9217 విత్తనం బాగుండడంతో డీలర్స్, రైతులు హర్షం వ్యక్తం చేశారు. గత నాలుగు రోజుల నుండి ఈ ప్రదర్శన క్షేత్రాన్ని వీక్షించడానికి చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల నుండి తండోపతండాలుగా రైతులు వచ్చి చూసి, సమాచారాన్ని తెలుసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ మేనేజర్ అశోక్ రెడ్డి, వరంగల్ సిసిఎం సతీష్, పరకాల సి సి ఎం శివేష్, పలువురు డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలి





**-భూ పోరాట కేంద్రాన్ని సందర్శించిన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్. బి అజయ్ సారధి రెడ్డి.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 26 తరంగాలు:**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ భూ పోరాట కేంద్రాన్ని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన భూ పోరాట సిపిఐ సమావేశంలో బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎంతోమంది అర్హులైన నిరుపేదలు ఇంటి స్థలాలు లేక కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వాలని అన్నారు, ముఖ్యంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు కట్టిస్తామని చెప్పి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చాలామంది పేదలు చాలీచాలని జీతాలతో ఇంటికి రాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇంటి స్థలాలు పంచాలన్నారు జిల్లా అధికారులు సర్వే నిర్వహించి ఇల్లు లేని వారందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించేందుకు5 ఐదు లక్షల రూపాయలు అందించాలని అన్నారు, మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అర్హులైన వారందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రజలను మోసం చేసిందని కొత్తగా వచ్చిన ప్రభుత్వం ప్రజలందరినీ ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేశ పల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, ఎండి ఫాతిమా, వెలుగు శ్రవణ్ ,ఎండి మహమూద్ ,ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, పద్మ, మంద శంకర్, డి రమేష్ నాంచారి దాసు లాలు వంగ శీను తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ అనితా రెడ్డికి ఉగాది 2025 పురస్కారం



**హనుమకొండ ప్రతినిధి,26మార్చి,తరంగాలు:**
అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వ విద్యాలయం పాలకమండలి సభ్యురాలు,వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ కరుకాల అనితా రెడ్డి ఉగాది 2025 పురస్కారం అందుకున్నారు.జే.బి ఆర్ట్స్ కల్చరల్ సొసైటీ,వరంగల్ వారి ఆధ్వర్యంలో హన్మకొండ నేరెళ్ళ వేణుమాధవ్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ నిర్వహకులు జడల శివ, అతిధుల చేతుల మీదుగా అందించారు.వివిధ రంగాలలో ప్రతిభ చూపిన వారికి ఉగాది పురస్కారాలు 2025 అందజేశారు.ఇందులో భాగంగా సామాజిక సేవా రంగంలో అత్యంత సమాజ సేవ చేసిన డాక్టర్ కరుకాల అనితా రెడ్డికి అతిధుల చేతుల మీదుగా ఉగాది పురస్కారం 2025 అవార్డును అందించారు.అనంతరం అనితా రెడ్డి మాట్లాడుతూ పురస్కారాలు ఎప్పుడు సంతోషాన్ని ఇవ్వడమే కాక భాధ్యతను పెంచుతాయని అన్నారు.అతిధిగా,పురస్కార గ్రహీతగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.

# ప్రజలు వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**



**వర్ధన్నపేట ప్రతినిధి,26మార్చి,తరంగాలు:**
ప్రజలు వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సూచించారు.బుధవారం వర్ధన్నపేట 1 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ,ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు,వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు.సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని ఆదేశించారు .ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు.ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించారని,సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని అన్నారు.వైద్యాధికారులు,సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేశారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు,బంక విరోచనాలు,అంటువ్యాధులు కొరకు ప్రజలలో అవగాహన కల్పించాలని,ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు.ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో,ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ఓఆర్ఎస్ కార్నర్ పెట్టాలని,గడువు దాటి పోయిన మందులు ఏమైనా ఉంటే వెంటనే వాటిని డిస్పోజ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పల్లె దవఖానా డాక్టర్ మౌనిక,డిప్యూటీ డెమో అనిల్ కుమార్,ఎల్డి కంప్యూటర్ నాగరాజు,స్వర్ణకుమారి ఆరోగ్య పర్య వేక్షకురాలు,మంజుల ఆరోగ్య కార్యకర్త,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం లో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలించిన ఎంపిడి పద్మావతి





**ఆలేరు ఆర్సీ, మార్చి26(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలకు సంబంధించిన నిర్మాణాలు యొక్క పురోగతిని పరిశీలించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మండల పరిషత్ అధికారి జూలూర్ పద్మావతి తెలిపారు. అనంతరం గ్రామ నర్సరీనీ పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. గ్రామ పారిశుద్ధ్య పనుల నిర్వహణను తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ రిజిష్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.వీరివెంటా పంచాయతీ కార్యదర్శి సిహెచ్ జనరంజన్, ఉపాధి ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్, నర్సరీ వాచర్ బట్టు లక్ష్మమ్మ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉన్నారు.

# దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి ఆహ్వానం

**ఆహ్వాన పత్రికను అందజేసిన విగ్రహ కమిటీ సభ్యులు**



**ఆలేరు ఆర్సీ, మార్చి 26(తరంగాలు):**
తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98 వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 3 వ తేదీన బీబీనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహవిష్కరణ కార్యక్రమానికి రావాలని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య , మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు ,టౌన్ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నీలో ఓం ప్రకాష్ గౌడ్ , జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్, విగ్రహ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ చైర్మన్ సోము రమేష్ కురుమ, ముఖ్య సలహాదారులు జాన సత్యనారాయణ కురుమ, మండల కురుమ సంఘం అధ్యక్షుడు సోమ ముత్యాలు, ప్రధాన కార్యదర్శి గూదే శ్రీశైలం కురుమ, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ వద్దు.. పంచాయతే ముద్దు

**-మున్సిపాలిటీలో విలీనం చేసిన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చాలి**
**-వర్ధన్నపేటలో ధర్నా చేపట్టి నిరసన తెలిపిన ఆయా తండాల ప్రజలు**






**వర్ధన్నపేట ప్రతినిధి,26మార్చి,తరంగాలు:**
మున్సిపాలిటీ వద్దు.. పంచాయతే ముద్దు' అంటూ తండా వాసులు వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు.మున్సిపాలిటీలో విలీనం చేసిన తండాలను గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలని గిరిజన ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డిసి తండా వద్ద వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై మున్సిపాలిటీలో విలీనం చేసిన తండాలను గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టి నిరసన తెలిపారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డిసి తండా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వర్ధన్నపేట మున్సిపాలిటీలోని 13 తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మున్సిపాలిటీ వద్దు గ్రామపంచాయతీ ముద్దు అంటూ నినాదాలు చేశారు.ఆ పూటకాపూట సంపాధించుకొని కాలం వెల్లదీస్తున్నామని, మున్సిపాలిటీలో విలీనం చేయడంతో తమ బతుకులు ఆగమ్యగోచరంగా మారన్నారు. మున్సిపాలిటీలో ఉండడం వల్ల ఇంటి,నల్ల పన్నుల భారం భారీగా పడుతుందని తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అసెంబ్లీలో సైతం ప్రస్తావించడం జరిగిందని ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని విలీన తండాలను గ్రామపంచాయతీలుగా ప్రకటించాలని కోరారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గిరిజనులకు నచ్చజెప్పి శాంతింపచేశారు. తండావాసులు చేపట్టిన ధర్నా రాస్తారోకో కారణంగా రహదారి పై వాహనాలు భారీగా నిలిచిపోయి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## వికాస తరంగణి ఆధ్వర్యంలో పరకాల్లో పశువైద్య శిబిరం



**పరకాల ప్రతినిధి మర్చి 26 తరంగాలు**
బుధవారం రోజున పరకాల పట్టణంలో పశువుల ఆసుపత్రి నందు వికాస తరంగణి హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ సందర్భంగా శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో గోపూజ నిర్వహించి ప్రారంభించబడినది. ఈ కార్యక్రమంలో వికాస తరంగణి ఉపాధ్యక్షుడు రిటైర్డ్ పశుసంవర్తన శాఖ జాయింట్ డైరెక్టర్ చాడ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ వికాస తరంగిణి ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ అధికారుల సహకారంతో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందిస్తామని వీటిని రైతులు చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ పశువుల శుభ్రంగా 60 పశువులకు వైద్యం అందించబడినది. అలాగే ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. విజయ భాస్కర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి హనుమకొండ జిల్లా, డాక్టర్ పి శ్రీనివాస్ సహాయ సంచాలకులు, సిహెచ్ వెంకటేష్ కమిషనర్, డాక్టర్ బి వినయ్, డాక్టర్ శ్రీరామ్ పశు వైద్యాధికారులు, పెద్ది ఆంజనేయులు ఎంపీడీవో, రవీందర్ నాథ్, కల్పన, రాంబాయి లాల్ సింగ్, రమేష్, కుమార్ పశు వైద్య సిబ్బంది, కుమారస్వామి, కిషోర్, కోటి, రవి పశువుల మందుల షాపుల యజమాన్యం సభ్యులు, వికాస తరంగిణి సభ్యులు దయాకర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, పాల్గొన్నారు.

## ఆడపిల్ల పుట్టింది. బహుమతి అందింది..

**పాలేరులో బిడ్డ పుట్టిన ఇంటికి వెళ్ళిన అధికారులు..**

**పాలేరు ఆర్సీ, 26మార్చి, (తరంగాలు )**

ఆడపిల్ల పుడితే అందరం వచ్చి సన్మానించి అభినందిస్తామని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్ ఇటీవలే ప్రకటన చేశారు. జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలు అందిన వెంటనే రంగంలోకి దిగిన ఆయా మండలాల అధికారులు, ఉద్యోగులు ఆడపిల్ల పుడితే ఆ బిడ్డ ఇంటికి వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. ఇంతలో కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో తంగెళ్ళ లక్ష్మినర్సు-లక్ష్మి దంపతులకు ఆడబిడ్డ పుట్టింది. విషయం తెలుసుకున్న పాలేరు నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, తహసీల్దార్ కరుణ శ్రీ, ఎంపీవో రామచంద్రయ్య, కార్యదర్శి హారీష్, కూసుమంచి మండలం ఏసీడీఎస్, మండల పరిషత్ అధికారులు పాలేరు గ్రామానికి చేరుకుని ఆ దంపతులను ఘనంగా సన్మానించారు. వారికి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీలత మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆడపిల్ల జననం లక్ష్మి దేవత జన్మించిందని పెద్దలు చెబుతుంటారని అన్నారు. సృష్టికే మూలమైన ఆడబిడ్డ జన్మించిందంటే ఆ ఇంట్లో సంబురం చేయాలని, జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్ ఆదేశాలు మేరకు అధికార పక్షాన సంబరాలు చేస్తున్నామని తెలిపారు. ఆడపిల్ల పుట్టడం శుభసూచకమని అన్నారు.

## నవోదయ ఫలితాల్లో విజ్ఞాన్ విజన్ ప్రభంజనం..

**36మందికి 14 మందికి ఎంపిక..**

**పాలేరు ఆర్సీ 26మార్చి ( తరంగాలు)**

జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరోతరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కూసుమంచి గ్రామంలోని విజ్ఞాన్ విజన్ ప్రభంజనం సృష్టించింది. ఇటీవలే నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహించగా, మంగళవారం ఫలితాలను నవోదయ సమితి విడుదల చేసింది. కూసుమంచి మండల ఖేంద్రంలోని విజ్ఞాన్ విజన్ ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు. కేవలం 39 మంది విద్యార్థులు ఈ పాఠశాల నుంచి పరీక్షకు హాజరుకాగా, అందులో 14 మంది విద్యార్థులు నవోదయ సీట్లు సాధించడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ కలీం (సాజిద్ పాషా), ప్రిన్సిపాల్ అజాహరుద్దీన్ మహమ్మద్ మాట్లాడుతూ ఇది ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషి అని కొనియాడారు. కేవలం నవోదయ మాత్రమే కాకుండా ఆల్ ఇండియా సైనిక్, రాష్ట్రీయ సైనిక్, ఏకలవ్య cbse పాఠశాలల ప్రవేశ పరీక్షలకు కూడా పిల్లల్ని సిద్ధం చేస్తున్నామని. తెలియజేయడం జరిగింది. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను మెడల్ తో సత్కరించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ఉదయ్, సమతా మరియు ఉపాధ్యాయులు మాధవి, అపర్ణ, శోభా, వెంకన్న, నిహర్ష, తదితరులు పాల్గొన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభం అయినట్లుగా కరెస్పాండంట్ కలీం తెలియజేసారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు



**-వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిని సందర్శించిన మంథని ఆసుపత్రి వైద్య బృందం**



**వర్దన్నపేట ప్రతినిధి,26మార్చి,తరంగాలు:**
ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని సిబ్బంది ఎప్పటికప్పుడు ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆసుపత్రిలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తున్నారని మంథని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. బుధవారం కాయకల్ప కార్యక్రమంలో భాగంగా వర్దన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని పెద్దపల్లి జిల్లా మంథని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ వారి బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులను, ఆపరేషన్ థియేటర్, క్యాజువాలిటీ, ఓపి,ల్యాబ్,ఫార్మసి, ఆసుపత్రి ఆవరణతో పాటు అన్ని వార్డులను పరిశీలించారు. పరిశుభ్రత, రోగుల కొరకు తీసుకునే జాగ్రత్త చర్యలు,కల్పించే సౌకర్యాలు తెలుసుకొని సంతోషం వ్యక్తపరిచారు.ప్రత్యేకంగా ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత,ఆసుపత్రి లోని వార్డులలో పరిశుభ్రత పట్ల శానిటేషన్ సిబ్బంది,నర్సులను అభినందించారు. కాయకల్ప కార్యక్రమం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పరిశుభ్రత,రోగుల పట్ల తీసుకునే శ్రద్ధ,వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచే ఆ ఆసుపత్రి సిబ్బందికి, వైద్యులకు ప్రోత్సాహకరంగా మొదటి బహుమతి 25 లక్షలు, ద్వితీయ,తృతీయ బహుమతులు ఇచ్చే కార్యక్రమంగా చెప్పారు.ఈ రోజు సందర్శనార్థం విచ్చేసిన మంథని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ బృందం ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి,ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ భరత్,సిస్టర్ ఫ్లోరెన్స్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ అమలు కోసం

# ఏప్రిల్ 2న హాలో బీసీ..చలో ఢిల్లీ

**-బీసీలకు విద్యా,ఉద్యోగ,స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం ఇవ్వాల్సిందే**
**-హాలో బీసీ..చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



**హనుమకొండ ప్రతినిధి,26మార్చి,తరంగాలు:**
బీసీ రిజర్వేషన్ల అమలు కోసం చేస్తున్న పోరాటం గల్లీలో ముగిసింది...ఇక ఢిల్లీలో చేపడుతున్నామని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఏప్రిల్ 2న చేపట్టిన హాలో బీసీ..చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆయన హన్మకొండలోని నక్కల గుట్టలో గల హరిత హెూటల్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్యా,ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం కల్పించాలని కోరుతూ ఏప్రిల్ 2న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా,ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.బీసీ రిజర్వేషన్ల చట్టం కోసం గల్లీలో పోరాటం ముగిసిందని, ఇక ఢిల్లీలో పోరాటం చేయబోతున్నామన్నారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో దేశంలోని 29 రాష్ట్రాల నుండి ఢిల్లీని బీసీల దండు ముట్టడించబోతుందని తెలిపారు.ఏప్రిల్ 2వ తేదిలోగా కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లు కేంద్రం ఆమోదిస్తే విజయోత్సవ సభ పెడతామన్నారు .కేంద్ర ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తే కేంద్రంలోనే అగ్గి రాజేస్తామని హెచ్చరించారు. బీసీ నినాదాన్ని ఇక ఎవ్వరూ ఆపలేరన్నారు. బీసీలను అణగదొక్కాలని చూస్తే వదిలిపెట్టబోమన్నారు. బీసీలు సర్పంచులు, కౌన్సిలర్లు కూడా కారాదని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు అన్యాయం చేస్తే వెంటాడుతాం. .మేలు చేస్తే గుండెల్లో దాచుకుంటామన్నారు. మా పోరాటంతోనే 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని హైకోర్టు తీర్పునిచ్చిందన్నారు. హాలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మహిళలు,విద్యార్థులు,యువకులు,బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం,దాడి మల్లయ్య యాదవ్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసాగోని అశోక్,అరేగంటి నాగరాజు, పెరుమాండ్ల అనిల్,మారపెల్లి సమ్మయ్య, తంగళ్లపెల్లి రమేష్,పంజాల మధు,తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వర్ రావు దశదిన కర్మకు హాజరైన టెస్కాబ్ చైర్మన్ మార్నేని

**ఐనవోలు,26మార్చి,తరంగాలు:**
మాజీ ఎంపీటీసీ సోమేశ్వర్ రావు దశదిన కర్మకు టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు హాజరయ్యారు. ఐనవోలు మండలంలోని పంథిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర రావు ఇటివల అనారోగ్యంతో మరణించగా బుధవారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట నాయకులు మునిగాల సమ్మయ్య,పూర్ణ చందర్ రావు,అడ్డగూడి సతీష్,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు.

**ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే రానున్న కాలంలో వేల మందితో ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తాం**

**-సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్...**



**పాలేరు ఆర్సీ 26మార్చి (తరంగాలు)**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినటువంటి 6 గ్యారంటీలను అమలు చేయాలని, ఈరోజు కూసుమంచి మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం నుండి భారీ. ర్యాలీ . ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలం నుండి అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో అనేక సమస్యలు ఉన్నటువంటి బాధితులు బుధవారం జరిగిన ర్యాలీలో పాల్గొని ప్రభుత్వం ప్రకటించిన ఆరుగారెంటీలను అమలు చేయాలని, స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని, పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రదర్శన కొనసాగింది. ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా అనంతరం . తహశీల్దార్ కరుణశ్రీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడుతూ మీరిచ్చిన వినతిపత్రంలోని నేను పరిష్కారం చేయగలిగే వాటిని చేస్తానని, చెప్పి మిగతా విషయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హాజరైన వికలాంగులు తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. సిపి ఎం పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర నాయకులు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ, ఈరోజు మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి ఈ ధర్నా కార్యక్రమం ఈ ఒక్క కూసుమంచి లోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కార్యాలయాల్లో ధర్నాలు ముట్టడిలు జరుగుతా ఉన్నాయని,, ముఖ్యంగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు మన రాష్ట్రానికి ప్రియాంక గాంధీని రాహుల్ గాంధీని తీసుకొని వచ్చి వరంగల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో 6 గ్యారంటీల డిక్లరేషన్ చేయడం జరిగింది. మా ప్రభుత్వం అధికారులకు రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అప్పటివరకు ఉన్నటువంటి బ్యాంకు రుణాలను రెండు లక్షల పైగా ఉన్న వాటిని మీరు కట్టండి రెండు లక్షల లోపు రుణాలను మేము మాఫీ చేస్తామని చెప్పి వితంతు వికలాంగు వృద్ధాప్య పెన్షన్లను రెండును నాలుగువేలుగా మూడుని 6000గా చేస్తానని చెప్పి రైతుబంధు పదివేలు కాదు 15000 వేస్తామని చెప్పి , ఇలాంటి అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి హామీలు అమలు పరచడంలో విఫలమై గత ప్రభుత్వం అప్పులు చేసింది అని మేము ఇచ్చిన హామీలను నెరవేర్చడం సాధ్యపడదని , దుర్మార్గపూరితంగా మాట్లాడతా ఉన్నారు. ఇచ్చిన హామీలను అమలు జరపకపోతే ఈరోజు వందల మందితో వచ్చిన ప్రజలు రానున్న రోజుల్లో వేల సంఖ్యలో ప్రభుత్వ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతి రావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎడవల్లి రమణారెడ్డి, స్థానిక సమస్యలను పరిష్కరించాలని మాట్లాడారు. పాల్గొన్న వారిలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్ రావు, మహిళా సంఘం నాయకురాలు ఎర్రబోయిన భారతి, తాళ్లూరి వెంకటేశ్వరరావు, వల్లోజు కరుణబాబు, మూడు గన్యా నాయక్ మండల కమిటీ సభ్యులు మందిరి వీరారెడ్డి, చీర్ల రాధాకృష్ణ, చిట్టూరి వెంకటేశ్వర్లు, హాళవత్. నరసింహ, ఎస్ కే బాబు, రెడ్డి నెల్లూరి వెంగళరావు, రెడ్డి మల్ల వెంకటయ్య, గోపి వెంకన్న , మల్లె పల్లి మాజీ సర్పంచ్ తాళ్లూరి రవి, మహిళా సంఘం నాయకురాలు వివిధ గ్రామాల నుండి వచ్చిన శాఖ కార్యదర్శి లు గ్రామ కమిటీసభ్యులు పథకాలకు అర్హులైనటువంటి ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# మా పాప-మా ఇంటి మణి దీపం కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**-ఆడపిల్ల పుట్టడం అదృష్టం**

**-ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్**

**-అమ్మాయి పుట్టడం అదృష్టమనే భావన పెంచేలా కృషి**



**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 26(తరంగాలు) ఖమ్మం :**

ఆడపిల్ల పుట్టడం అదృష్టమని,ఇంటిలో ఆడపిల్ల పుడితే స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపే విధంగా ఖమ్మం జిల్లాలో మా పాప–మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో మా పాప – మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లాంఛనంగా ప్రారంభించారు.రామచంద్రాపురం గ్రామంలోని బానోతు కృష్ణవేణి భరత్ నాయక్ దంపతులకు 2025 మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని,ఈ సందర్భంగా ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్,ఫ్రూట్స్,సర్టిఫికెట్ అందించి శాలువాతో సన్మానించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...భగవంతుడు అవకాశం ఇస్తే తనకు ఆడపిల్ల పుట్టాలని కోరుకుంటానని,ఆడపిల్లలు చూపించే ప్రేమ మగ పిల్లలు చూపరని కలెక్టర్ తెలిపారు.చదువులలో అబ్బాయిల కంటే అమ్మాయిలు చాలా బాగా రాణిస్తున్నారని,ప్రతి తరగతిలో మొదటి మూడు స్థానాలలో అమ్మాయిలే ఉంటున్నారని కలెక్టర్ తెలిపారు.మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య,వ్యాపార,ఆస్తి, అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని,మంచి విద్య,ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం,ప్రోత్సాహకాలు అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.సునీతా విలియమ్స్ అనే మహిళ విజయవంతంగా అంతరిక్షంలో ఉండి వచ్చారని, అంతరిక్షంలో మహిళలు అడుగుపెట్టిన నేటి హైటెక్ యుగంలోనూ కొంత మంది ఆడపిల్లలపై వివక్ష చూపడం దురదృష్టకరమని అన్నారు.స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు.ప్రతి రంగంలో మహిళలు రాణించి సత్తా చాటుతున్నారని అన్నారు. ఆడపిల్ల పుట్టిన వారి ఇంటికి అధికారులు వెళ్లి స్వీట్ బాక్స్ అందజేసి,ఇంట్లో అమ్మాయి పుడితే అదృష్టం అనే భావన ప్రజల్లోకి బలంగా వెళ్లేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం బానోతు కృష్ణవేణి,అత్తగారైన బాణోత్ ఇందిరా మాట్లాడుతూ, ఈరోజు మాకు చిరస్మరణీయమైన రోజు అని,జిల్లా కలెక్టర్ మా ఇంటికి వచ్చి మా అమ్మాయిని ఆశీర్వదించడం గొప్ప అనుభూతి అని,జిల్లా కలెక్టర్ చెప్పిన విధంగా అమ్మాయిని మంచిగా చదివించి ఉన్నత స్థానానికి ఎదిగేలా కృషి చేస్తామని,మా అమ్మాయి పెద్దైన తర్వాత కలెక్టర్ ఇచ్చిన సర్టిఫికెట్ చూపెట్టి ఈనాటి విషయాలు తెలుపుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.రామ్ గోపాల్ రెడ్డి,మండల ప్రత్యేక అధికారి అయిన జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్,డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్,తహసిల్దార్, గ్రామస్తులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెరుమాండ్ల రామకృష్ణకు సముచిత స్థానం కల్పించాలి

**-పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న పేదల డాక్టర్**

**-కే మ్యాక్స్ ద్వారా విద్య,వైద్యం,ఆర్థిక రంగాలలో తోడ్పాటు**

**-గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పాటుపడిన రామకృష్ణ**

**-కే మ్యాక్స్ వైస్ చైర్మన్,డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్**




**ఆత్మకూరు,26మార్చి,తరంగాలు:**

సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు ఉచితంగా,పేద వర్గాలకు తక్కువ ఫీజులతో నాణ్యమైన కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తూ పేదల డాక్టర్ గా పేరుగాంచిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ కార్పొరేషన్ పదవిని కానీ ఎమ్మెల్సీగా కానీ నియమించి సముచిత స్థానాన్ని కల్పించాలని కాకతీయ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ (కే మ్యాక్స్)వైస్ చైర్మన్,దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కే మాక్స్ సహకార సంస్థ ద్వారా పేదలకు విద్య,వైద్యం,ఆర్థిక,ఉపాధి రంగాలలో తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు.గడచిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి రామకృష్ణ కృషి చేశారని జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలు,ప్రజాప్రతినిధులు ఆయనకు పదవి రావడానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కే మాక్స్ సభ్యులు మాదాసి రాజు, మాదాసి నవీన్, బిరు లక్ష్మణ్,జన్ను శ్రీకాంత్, పోలెపాక అనిల్,మాదాసి సిద్ధార్థ,మాదాసి కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

**పాస్టర్ ప్రవీణ్ మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటు**

**పాస్టర్ బి.ఆడమ్:ఖమ్మం**



**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 26 (తరంగాలు) ఖమ్మం :**

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి జీసస్ క్రైస్ట్ గాస్పల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ బి.ఆడమ్ సంతాపం తెలిపారు.పాస్టర్ ప్రవీణ్ మరణం తన కుటుంబానికి యావత్ క్రైస్తవ సమాజాన్ని దిగ్భ్రాంతి కి గురి చేసిందని, ప్రవీణ్ మరణం క్రైస్తవలందరికీ తీరని లోటని పాస్టర్ బి.ఆడమ్ అన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల క్రైస్తవ సమాజము అంతా పాస్టర్ ప్రవీణ్ కుటుంబానికి అండగా ఉంటామని, ఇది మొదలుకొని క్రైస్తవులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన ఊరుకోబోమని అన్నారు.హెూంమంత్రి అనితనికి తగు విచారణ జరిపి వారి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# బీమా సొమ్ము రూ.20 లక్షలు అందజేసిన ఎస్ బి ఐ




**కేసముద్రం, మార్చి 26, (తరంగాలు)**

కేసముద్రం మున్సిపాలిటీలో సబ్బేషన్ తండా మాజీ సర్పంచ్ గుగులోతు వెంకన్న గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మరణించగా అతని కుటుంబానికి కేసముద్రం భారతీయ స్టేట్ బ్యాంక్ ఎస్బిఐ లో రెండు లక్షల ప్రమాద బీమా పథకం ద్వారా మంజూరైన 20 లక్షల రూపాయల బీమా క్లెయిమ్ అయ్యింది. దానితో ఎస్బిఐ బ్యాంకు వారు 20 లక్షల రూపాయల చెక్కును వెంకన్న భార్య కళ్యాణికి అందజేశారు.వెంకన్న కేసముద్రం ఎస్బిఐలో తన ఖాతా ద్వారా వెయ్యి రూపాయలు చెల్లించి 20 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకంలో చేరినట్లు ఎస్బిఐ డిజిఎం గన్ శ్యామ్ సోలంకి,ఆర్ ఎం షేక్ అబ్దుల్ రహీం,స్టేట్ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్, జనరల్ ఇన్సూరెన్స్ క్లస్టర్ మేనేజర్ దేవేందర్ రెడ్డి తెలిపారు.ఈ పథకంలో చేరి ప్రమాదంలో మరణించడం వల్ల వెంకన్న నామిని అయిన భార్య కల్యానికి బీమా సొమ్ము చెక్కును అందజేసినట్టు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులు తమ ఖాతా ద్వారా ప్రమాద బీమా పథకంలో చేరడం వల్ల ఆపత్కాలంలో కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తుందని చెప్పారు.

# తమ్మడపల్లి ఐ గ్రామంలో దొంగల బీభత్సం

**జఫర్ఘడ్ ప్రతినిధి, మార్చ్ 26,(తరంగాలు):**

మండలంలోని తమ్ముడపల్లి (ఐ) గ్రామానికి చెందిన బుల్లి కుమారస్వామి ఇంట్లో అర్థరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఇంట్లో ఉన్న బీరువా తాళం పగులగొట్టి 14.5 గ్రామ్స్ బంగారం,24 తులాల వెండి ,30000 నగదు దోచుకొని వెళ్ళారని కుమారస్వామి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు వెంటనే వేతనాలు అందించాలి



**చెన్నారావుపేట, మార్చి 26: (తరంగాలు):**

చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాలలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేతనాలు అందించాలని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షులు గుగులోతు రమేష్ అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నల్ల శ్రీవాణికి పలుడిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా వేతనాలు అందించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాక కుటుంబ పోషణ కూడా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలను అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, సలహాదారులు జంపాల రాజయ్య, మర్రి సురేష్, ఇస్లావత్ రాములు, వసంత, కవిత, శ్రీలత,తప్పెట రమేష్, కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# సమాజ మార్పులో ఆడపిల్లల విద్య ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది..

**మండల స్పెషల్ ఆఫీసర్ ధనసరి పుల్లయ్య**



పాలేరు ఆర్సీ 26మార్చి (తరంగాలు)
తిరుమలాయపాలెం.సమాజ మార్పులు గణనీయంగా ఎన్నో మార్పులు వచ్చాయని ఆడపిల్లల విద్య సమాజ మార్పుకు ఎంతో దోహదపడుతుందని ,గడిచిన కాలం గుర్తిస్తే వంటగదికే పరిమితమయ్యే ఆడపిల్లలు విద్యతో లింగ బేధం లేకుండా సాంకేతిక రంగాల్లో ఎంతో ముందుకు వెళ్తున్నారని, మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ సంచాలకులు ధనసిరి పుల్లయ్య అన్నారు. మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో మా ఇంటి మణిదీపం బేబీ బచావో బేబీ పడావో కార్యక్రమాన్ని ఏ సి డి పి ఓ ఉదయశ్రీ, ఎంపీడీవో సిలార్ సాహెబ్, సిడిపిఓ కవిత, ఏవో సీతారాంరెడ్డి, సూపర్వైజర్ సావిత్రి, పంచాయతీ కార్యదర్శి శ్రావణి తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల విద్య సమాజ మార్పుకు ఎంతో దోహదపడుతుందని గతకాలాన్ని పోల్చుకుంటే ఆడపిల్లలు పుట్టగానే ఎంతో భారం అనుకునేవారని ఆడపిల్లలు ఇంటికి మహాలక్ష్మి ఇంట్లో ఆడపిల్ల ఉంటే లక్ష్మీదేవితో భావించాలని ఆడపిల్లలను బాగా చదివించి వారు ఎదుగుదలకు సహకరించాలని లింగ భేదం లేకుండా ప్రభుత్వాలు ఆడపిల్లలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని సాంకేతిక రంగంలో వారు ఎంతో ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ ఉదయశ్రీ, ఎంపీడీవో సిలార్ సాహెబ్, సిడిపిఓ కవిత, ఏవో సీతారాంరెడ్డి, సూపర్వైజర్ సావిత్రి, పంచాయతీ కార్యదర్శి శ్రావణి అంగన్వాడీ కార్యకర్త ఉప్పలమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతిపై సిబిఐ విచారణ జరిపించాలి




కేసముద్రం,మార్చి 26, (తరంగాలు)
కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై అనుమానాలను వ్యక్తపరుస్తూ నిరసన ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ హైదరాబాద్ ప్రాంతంలో క్రైస్తవ ప్రబోధకుడిగా సేవలు అందిస్తున్న ప్రవీణ్ పగడాల అనే దైవ సేవకులు గడిచిన 24-03-2025 సుమారుగా రాత్రి 11:00 గంటల సమయమున విజయవాడ నుండి రాజమండ్రి మార్గంలో మధ్యలో అనుమానాస్పదంగా మృతి చెందడం జరిగిందన్నారు.ఇదివరకే తనను చంపుతాము అని బెదిరించిన మత చాందసవాదుల మీద క్రైస్తవ సంఘాలు అనుమానం వ్యక్తపరుస్తూ మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల పాస్టర్ ఫెలోషిప్ మరియు కేసముద్రం మండల క్రిస్టియన్ యూత్ ఫెలోషిప్, వి హెచ్ పి ఎస్ ఎం.ఆర్.పి.ఎస్ ,సిపిఎం మరియు వివిధ ప్రజాసంఘాలతో నిరసన చేయడం జరిగిందని తెలిపారు.మృతి పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిబిఐ విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగించి,దోషులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండలం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మునిగే జోసెఫ్ సురేష్, మహబూబాద్ జిల్లా పాస్టర్ అధ్యక్షులు పిల్లి కుమారస్వామి, దండు శ్రీను, కంటిపూడి అరుణ్ కుమార్, వెంకన్న, బనిశెట్టి వెంకటేష్, చాగంటి కిషన్, బత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో బిజెపి నేతల పూజలు

**-గోశాలకు దానా బస్తాల వితరణ**





గణపురం, మార్చి 26(తరంగాలు)
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో, గణపురం బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు,బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్,బిజెపి దళిత మోర్చా రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గాలి, బిజెపి సీనియర్ నాయకులు సోమ దామోదర్ మండల నాయకులు బుక్యా హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 26:(తరంగాలు)
ఖమ్మం:
జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్,రిక్కా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా సెంటర్ ను తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... జిల్లాలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు.ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగు నీరు సరఫరా చేయాలని,పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు.ఈ సందర్భంగా జరుగుతున్న పరీక్ష వివరాలు అడిగి తెలుసుకున్నారు.రిక్కా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జరుగుతున్న మ్యాథ్స్ పరీక్షకు 250 మంది విద్యార్థులను కేటాయించగా, 100 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులను చెక్ చేసి లోపలికి అనుమతిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు.జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో చీఫ్ సూపరింటెండెంట్ కె.శేఖర్ రావు, డిపార్ట్మెంట్ అధికారి ఎన్.శ్రీనివాస చారీ,సిట్టింగ్ స్క్వాడ్ సురేందర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎంపిహెచ్ఏ (ఎం) సిహెచ్.శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**-ప్రజా సమస్యల పరిష్కారం పై అధికారులు దృష్టి సారించాలి**
**-సాగు త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలి**
**-కలెక్టర్ రాహుల్ శర్మ**
**-గణపురం తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష**





గణపురం , మార్చి 26(తరంగాలు):
అధికారులు సమన్వయంతో పనిచేసి
ప్రజా సమస్యల పరిష్కారం పై అధికారులు దృష్టి సారించాలని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమర్థంగా, పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం గణపురం తహసీల్దార్ కార్యాలయంలో నూతన రేషన్ కార్డులు విచారణ, త్రాగు, సాగు నీరు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సంబంధిత శాఖల అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితిని వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ముఖ్యంగా తాగు, సాగునీటి సమస్యల పరిష్కారం, ఉపాధి హామీ పనుల పురోగతి, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వేగవంతంపై అధికారులు దృష్టి సారించాని తెలిపారు. పంట పొలాలు ఎండిపోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి వారం సాగు నీటిపై మండల స్థాయిలో యాసంగి పంటకు నీటి నిర్వహణపై సమీక్ష నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి పంటకు నీటినిర్వహణపై ప్రతి మండలంలో రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు సాగునీటి పంటకు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాగునీరు సమస్య ఎక్కడ వచ్చే అవకాశం ఉంటుందో నీటి పరిష్కారానికి రైతులను భాగస్వామ్యం చేసుకుంటూ అవసరమైన చర్యలను అధికారులు సమన్వయంతో తీసుకోవాలని అన్నారు. రైతులకు నీటి షెడ్యూల్ పై సమాచారం అందించాలని అన్నారు. పంటల సంరక్షణ కు అధికారులు కృషి చేయాలని అన్నారు. సాగునీరు విషయమై వచ్చే అంశాలపై దృష్టి పెట్టాలని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, నీరు అందేలా చూడాలని అన్నారు. నీటి కాల్వల వద్ద నీటిని బ్లాక్ చేయకుండా చూడాలని, ఎక్కడైనా గేట్ బ్లాక్ చేస్తే వెంటనే అధికారులను సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన రేషన్ కార్డులు ధరఖాస్తులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులను గుర్తించాలని సూచించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, పంచాయతి, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సేన కేసముద్రం పట్టణ అధ్యక్షుడుగా సిరికొండ శ్రీకాంత్ ముదిరాజ్

**-శ్రీకాంత్ ముదిరాజ్ ని నియమించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మేంగని మనోహర్, కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు వాంకుడొత్ తరుణ్ నాయక్**



కేసముద్రం, మార్చి 26 (తరంగాలు)
ఈ సందర్భంగా కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాంకుడొత్ తరుణ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైందని తెలంగాణ కెసిఆర్ నాయకత్వంలోనే పచ్చని మాగానంగా ఉండేదని కానీ ప్రస్తుతం రేవంత్ రెడ్డి పాలనలో ఎడారిలా మారిందని అన్నారు.ఈ సందర్భంగా సిరికొండ శ్రీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు ,రాష్ట్ర అధ్యక్షులు మేంగని మనోహర్ కు, మాజీ ఎంపీపీ వొలం చంద్రమోహన్,కు మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి కి , మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ ముదిరాజ్ కు , సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి కి , మాజీ మార్కెట్ డైరెక్టర్ హరీష్ నాయక్ కు, మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్,కు , పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, కు , కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు తరుణ్ నాయక్ కు , పోలేపాక రాజు , నవీన్ యాదవ్ , రాకేష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు .. కేసముద్రం పట్టణ వ్యాప్తంగా కేటీఆర్ సేనను బలోపేతం చేస్తామన్నారు అధికారం కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఈరోజు అహమీలు నెరవేర్చకుండా పూటగడుపుతూ పూటకు ఒక మాట మార్చుతూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ కాలం వెళ్ళదీస్తునరన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీరు కేంద్రంలో బీజేపీ తెలంగాణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును పూర్తిగా ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తూ రెండు పార్టీలను దోచిగా నిలబెడతామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు 420 హామీలు నెరవేర్చేదాక ప్రజల్లో ఎప్పటికప్పుడు నిలదీస్తామన్నారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్షా అని మల్లొకసారి కెసిఆర్ ని ముఖ్యమంత్రి చేసుకునేదాకా విశ్రయించమన్నారు తెలంగాణ రైతాంగానికి పూర్తిస్థాయిలో రుణమాఫీ అయ్యేవరకు రైతు భరోసా అందరి రైతులకు అందే వరకు మా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు...




# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత




















-మానవ చర్యల కారణంగా పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోంది .

-పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాల్సిన అవసరం ఉంది .

-భావితరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన భవిష్యత్తును అందించడం సామాజిక బాధ్యత .

-ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

-వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

**వర్ధన్నపేట ప్రతినిధి, మార్చి 26, తరంగాలు :**

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో చైతన్య కళా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ మానవ చర్యల కారణంగా పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోందన్నారు.చైతన్య కళా సంస్థ వారు పర్యావరణ పరిరక్షణపై ఇలాంటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు.






అదేవిధంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్క పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ పై ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతిని ప్రేమించడం, కలిసి జీవించటం జీవన విధానంలో భాగం చేసుకోవాలన్నారు. భావితరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన భవిష్యత్తును అందించడం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా, ప్రకృతిలోని అన్ని ప్రాణులను రక్షించుకోవటం మనందరి బాధ్యత అని, ప్రకృతి పరిరక్షణకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఉద్యమస్ఫూర్తితో ముందుకు సాగాలి అని అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్, మున్సిపాలిటీ కమీషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, ఎస్సై భూక్యా చందర్, గ్రేటర్ వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య, మల్లీఖార్జున స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సిలువేరు కుమారస్వామి, ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ సునీల్ కుమార్, ఆల్ ఫోర్స్ పాఠశాల ప్రిన్సిపల్ సింహాద్రి, చైతన్య కళా సంస్థ సభ్యులు వల్లందాస్ లక్ష్మణ్, కరిమిల్ల సంపత్ రావు, భూషబోయిన సంపత్ యాదవ్, ప్రభాకర్, ప్రవీణ్, విక్రమ్, కుమారస్వామి, రాజు, కుమార్, శివ, కనకయ్య, రమేష్, చిట్టి, చందు తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవు

**-సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తాం**

**-ఎస్ఐ రేఖ అశోక్**



**గణపురం,మార్చి 26(తరంగాలు):** శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవని ఇతరులను అవమానించే విధంగా సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూపులలో పోస్టులు పెడితే చర్యలు తప్పవని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు.బుధవారం మండలలోని గాంధీనగర్ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువుపై శ్రద్ధ వహించి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని అదేవిధంగా తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని గ్రామస్థులకు సూచించారు అదేవిధంగా గ్రామంలో ఎవరైనా ఇతరులను రెచ్చగొట్టే విధంగా గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేసినా ఇతరుల పట్ల ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని వాట్సాప్ గ్రూపులలో ప్రచారం చేసినా వాట్స్అప్ స్టేటస్ లు పెట్టినా వారిపై చట్టరీత్య చర్యలు తప్పవని అన్నారు. వాట్సాప్ గ్రూపుల్లో శాంతి భద్రతలకు విగాథం కలిగించే ఏ రకమైన సమాచారం ప్రచారం చేసినా గ్రూపు అడ్మిన్ లదే బాధ్యతని గ్రామస్థులకు ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామస్థులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో గ్రామస్థులకు ఎలాంటి సమస్య వచ్చినా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ఎవరు చట్టాన్ని చేతిలోకి తీసుకున్నా కఠినంగా వ్యవహరిస్తామని ఎస్ఐ రేఖ అశోక్ ప్రజలకు సూచించారు.

# స్త్రీ నిధిలో వరంగల్ జిల్లా నెంబర్ వన్

**-సెర్ప్-స్త్రీ నిధి సిబ్బంది పనితీరు అభినందనీయం**

**-డిఆర్డిఓ కౌసల్యాదేవిని ప్రశంసించిన మంత్రి సీతక్క, సీఈఓ దివ్య**



**వరంగల్ ప్రతినిధి,26మార్చి,తరంగాలు:** రాష్ట్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసి వరంగల్ జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలుపుటకు అత్యంత ప్రతిభ కనబరిచిన వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్యా దేవిని పిఆర్ అండ్ ఆర్డి మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క అభినందించారు. బుధవారం హైదరాబాద్ నిర్వహించిన స్త్రీ నిధి రాష్ట్రస్థాయి జనరల్ బాడీ సమావేశంలో మంత్రి సీతక్క ముఖ్యంగా పాల్గొని అత్యంత ప్రతిభను కనబరుచుటకు కృషి చేసిన జిల్లాల అధికారులకు, ప్రతినిధులకు ప్రతిభ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా స్త్రీ నిధి రుణాల పంపిణీ,అప్పు తిరిగి చెల్లింపులలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచిన వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఓ కౌసల్యాదేవిలతో పాటు సెర్ప్- స్త్రీ నిధి సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ పేద మహిళలను ఆర్థిక సామాజిక రంగాలలో అభివృద్ధి పరుచుటకు సెర్ప్ గ్రామైక్య సంఘాల ప్రతినిధులు సిబ్బందితో సాధ్యమవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం అని,అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు నిదర్శనమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే మొట్ట మొదటిసారిగా ఇందిరా మహిళ శక్తి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి దేవత రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణంతో పాటు గృహలక్ష్మి మహాలక్ష్మి పథకాలను అమలు చేసి మహిళా పక్షపాతి ప్రభుత్వంగా గుర్తింపు పొందాలని అన్నారు. ఈ అవార్డుల ప్రధనోత్సవ కార్యక్రమంలో సెర్ప్ సీఈవో దివ్య రంగరాజన్.స్త్రీ నిధి మేనేజింగ్ డైరెక్టర్,వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి లతోపాటు రాష్ట్రంలోని అధికారులు,వివిధ జిల్లాల మండల సమైక్య ప్రతినిధులు,ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారు మైసమ్మ కళ్యాణ మహోత్సవం

**-రెడ్యాల గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూజలు....**

**-వెన్నం శ్రీకాంత్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో కళ్యాణం..**






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 26 తరంగాలు:** జిల్లాలోని రెడ్యాల గ్రామంలో బంగారు మైసమ్మ దేవస్థానంలో దేవీ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. గ్రామ పెద్దలు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యానం లో ఎంతో ఆధ్యాత్మికంగా సంతరించుకుంది. భక్తుల సందడి మధ్య, వేద మంత్రోచ్చారణలతో, పవిత్ర మంగళ వాయిద్యాల నడుమ ,ఒగ్గు పూజారులు పూజల మధ్య అమ్మవారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉత్సవం సందర్భంగా గ్రామంలో హారతులు, సంబరాలు, సంగీత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అంతేకాకుండా, అమ్మవారి కళ్యాణానికి హాజరైన భక్తులు తమ మనోరథాలను చెబుతూ, సద్భావనతో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.., సంవత్సరం విడిచి సంవత్సరం మైసమ్మ అమ్మవారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.రైతులు, గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు ,పశు పక్ష్యాధులు సమృద్ధిగా వుండాలని ఈ కల్యాణం నిర్వహిస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ పాల్వాయి రామోహన్ రెడ్డి,మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం,జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బండారి వెంకటరమణ, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నాల యుగంధర్, వార్డెన్ మోహన్, భిక్షపతి ,సురేందర్ రెడ్డి, నర్సింగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు విస్తృత ఏర్పాట్లు చేయాలి.

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే......**

**ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్**



**నర్సింహుపేట మార్చి 26 తరంగాలు:** రంజాన్ పండుగ సందర్భంగా బస్తీలు, గ్రామాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న అయన మున్సిపల్, పోలిసు, పంచాయతి రాజ్ శాఖల సబ్ డివిజన్, మండల స్థాయి అధికారులకు ఫోన్ చేసి పలు సూచనలు చేశారు. ఉపవాస దీక్షలు, రంజాన్ పండుగ సందర్భంగా మజీదులు, బస్తీలు, గ్రామాల్లో ఇఫ్తార్ విందులు, ప్రేత్యేక ప్రార్ధనలు జరుగుతున్నాయని ఈ ప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, విధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈద్గాలు, మజీదులు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం, పారిశుధ్యం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పండుగ రోజు ప్రార్థనలు నిర్వహించే ఈర్గాలు వద్ద జరిగే ప్రార్థనల సందర్భంగా మున్సిపాలిటీ సిబ్బంది తగిన సౌకర్యాలు మరియుత్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి పండుగ ఉత్సవాలు ప్రశాంతగా జరిగేలా చర్యలు తీసుకోవాల ఆదేశించారు.

# కార్యకర్తలను వేధిస్తే సహించేది లేదు

**టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,స్టేషన్ ఘనపూర్ ఇంచార్జ్ సింగపురం ఇందిర**





**స్టేషన్ ఘనపూర్,26మార్చి, తరంగాలు:** మూడు దఫాలుగా కాంగ్రెస్ జెండా మోసిన కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలను ఎలాంటి అవమానాలు జరిగిన ఇబ్బందులకు గురిచేసిన ఊరుకునే ప్రసక్తేలేదని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,స్టేషన్ ఘనపూర్ ఇంచార్జ్ సింగపురం ఇందిర అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలో అన్ని మండలాల కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం అయ్యారు.కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక సమస్యలతో పార్టీ మారి వచ్చిన వారు గ్రామాలలో అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏ కార్యకర్త కూడా అధైర్య పడొద్దని మనోధైర్యాన్ని కల్పించారు. ఏ స్థాయి నాయకులైన సీనియర్ కాంగ్రెస్ నాయకులను వేధిస్తే సరైన రీతిలో బుద్ధి చెప్తామన్నారు.పార్టీ మారి వచ్చిన నాయకులతో ఇప్పటివరకు తనకు ఫోన్లో సంప్రదించిన కార్యకర్త కూడా సంతోషంగా లేరని అన్నారు.పోలీస్ అధికారులు కూడా కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన ఇబ్బందులకు గురి చేసినా శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వంలో ఉండి కూడా కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులను ఇబ్బందులకు గురి చేసే ఏ స్థాయి నాయకులైన వారు కూడా ఇబ్బందులు పడే రోజులు వస్తాయని హెచ్చరించారు.

# అన్నం పెట్టే రైతన్నే దేశానికి వెన్నుముక

**-రాష్ట్రంలో రైతును రాజును చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది**

**-వరి ధాన్యం సన్నాలకు 500 బోనస్**

**-రైతుభరోసా సంవత్సరానికి ఎకరానికి 12,000**

**-రైతులు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సేంద్రియ పద్ధతులను వాడాలి**

**-కాంగ్రెస్ ప్రభుత్వ హస్తం రైతన్నల నేస్తం**

**-వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**






**వరంగల్ ప్రతినిధి,26మార్చి,తరంగాలు:** అన్నం పెట్టే రైతన్నే దేశానికి వెన్నుముక అని,రాష్ట్రంలో రైతును రాజును చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.బుధవారం రంగశాయిపేటలో వ్యవసాయ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళాకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాలతో రైతు మేళాకు హాజరై మాట్లాడారు.రైతులు వ్యవసాయంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే విధంగా రైతులు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సేంద్రియ పద్ధతులను వాడుకోవాలని సూచించారు.రైతులు వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడిపరిశ్రమ,పశు సంరక్షణ పండ్ల తోటల పెంపకం,ఉద్యానవన సాగు తోటల పెంపకం, ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వచ్చే విధంగా లాభసాటి వ్యవసాయం చేయాలని సూచించారు. వివిధ శాఖల అధికారుల సలహాలు సూచనలు, ఇక్కడ ఉన్న రైతులు పాటించి సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారని అన్నారు.రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా వరంగల్ జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళా నిర్వహించడం సంతోషంగా ఉందని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి సుమారు 50 సంఘాలు స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.తదనంతరం చిరు ధాన్యాల స్టాల్స్ సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ,వివిధ శాఖల అధికారులు,వర్ధన్నపేట వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటా

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర**





**రఘునాథపల్లి,26మార్చి,తరంగాలు:** మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర భరోసా ఇచ్చారు. రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కంచనపెల్లి పిఎసిఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాజిగొల్లూరి ఐలయ్యలు ఇటీవల మృతి చెందగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర మృతుల నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు.మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అధైర్య పడొవద్దని వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండలాల,గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు,మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**







**నర్సంపేట,26 మార్చి, తరంగాలు:** ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.గురువారం నర్సంపేట మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎల్ఆర్ఎస్ క్రింద క్రమబద్ధీకరణకు చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లు, లే అవుట్ల క్రమబద్ధీకరణ ఈ నెల 31 తో ముగుస్తున్నందున దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబెట్ పొందవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా ప్లాట్ల క్రమబద్ధీకరణకు వచ్చిన దరకాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆడిగి తెలుసుకొగా అధికారులు బాగా స్పందిస్తున్నారని వారు తెలిపారు.నర్సంపేట మునిసిపల్ పరిధిలో 5732 మంది దరకాస్తూ చేసుకోగా 2271 క్రమబద్దీకరణకు మంజూరు చేయగా, 293 మంది ఫీజు చెల్లించారని,186 మందికి క్రమబద్ధీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని అధికారులు కలెక్టర్ కు తెలిపారు.ఈ సదావకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తు దారులు సకాలంలో లే అవుట్ల క్రమబద్ధీకరణ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోగానే ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంధ్య, టి పి ఓ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**-టీయూడబ్ల్యూజే (ఐజేయు) జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి**
**-వరంగల్ ప్రెస్ క్లబ్ లో లాంఛనంగా ఐజేయూ సభ్యత్వం ప్రారంభం**
**-మండలాల వారిగా సభ్యత్వ నమోదుకు స్పెషల్ డ్రైవ్**



**హన్మకొండ ప్రతినిధి తరంగాలు మార్చి 26** జర్నలిస్టుల సమస్యల సాధన కోసం టియుడబ్ల్యూజే (ఐజేయు) పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఐజేయు సీనియర్ జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి అన్నారు.బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జిల్లా యూనియన్ నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమం లాంచనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ...జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే మాత్రమే నని అన్నారు.ఆరు దశాబ్దాల యూనియన్ చరిత్రలో అక్రిడిటేషన్ లు,హెల్త్ కార్డులు,ఇండ్ల స్థలాలు సాధించి పెట్టడం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు.భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందని,అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు,హెల్త్ కార్డుల జారి,ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. టీయూడబ్ల్యూజే ( ఐజేయు) యూనియన్ కు మరే యూనియన్ సాటి రాదని గుర్తుచేసిన ఆయన దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని వారి విశ్వాసానికి అనుగుణంగా జర్నలిస్టు బాధ్యులుగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా త్వరితగతిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్,వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ,టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్,పెండెం వేణు మాధవరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్,జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య,జాతీయ కౌన్సిల్ సభ్యులు వల్లాల బుచ్చి రెడ్డి,జిల్లా నాయకులు డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్దన్,వరప్రసాద్, ఎంఏ. నయీం,గన్ను సంతోష్, పులికంటి రాజేందర్,ముదిగిరి ఓదెలు,అల్లె రామారావు, ఖాదర్ పాషా,ఎం. రాజేంద్ర ప్రసాద్, రాంమోహన్,బి. శ్రీహరి రాజు,కిరణ్ రెడ్డి,దామోదర్, ఎండి ఉస్మాన్ పాషా,తాండూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లను పేదలుగా గుర్తించైనా ఇంటి స్థలాలు,ఇండ్లు ఇవ్వాలి

**కూనంనేని సాంబశివరావు**



**హన్మకొండ ప్రతినిధి తరంగాలు మార్చి 26** ప్రభుత్వం నిజమైన జర్నలిస్టులను గుర్తించి,వారి సంక్షేమం కోసం ఒక పాలసీ తీసుకురావాల్సిన అవసరం ఉందని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలపై ఒక కమిటీ వేస్తే బాగుంటుందని సూచించారు.నిజమైన జర్నలిస్టులు ఎంతమంది ఉన్నారు.. వాళ్ల జీవితాలు ఎలా ఉన్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అందులో పెద్ద పత్రికలలో పని చేసేవారు ఎంతమంది, నగరాలలో పని చేసేవారు ఎంతమంది,గ్రామాలలో పని చేసేవారు ఎంతమంది ఉన్నారో తెలుసుకోవాలని తెలిపారు. ఇందులో జర్నలిస్టుల పేరుతో సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసేవారిని, బెదిరింపులకు గురి చేసేవారిని,బ్లాక్ మెయిల్ చేసే వారిని స్క్రీనింగ్ చేయాలని సూచించారు.అలాగే మంచి జర్నలిస్టులు అనేవారని గుర్తించి, వారికి ఆరోగ్యం,చదువులు,పెన్షన్, ఇళ్లు లాంటివి ఇచ్చేలా.. వారి సంక్షేమం కోసం ఒక మంచి పాలసీ తీసుకొని రావాలని సీఎం రేవంత్ రెడ్డి,సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టులకు కొన్ని హామీలు ఇచ్చారని,అవి అమలు కావట్లేదని చెప్పి ఎమ్మెల్యేలు,ఎంపీలను అడిగే పరిస్థితి నెలకొన్నదని వారి సమస్యల గురించి పట్టించుకోవాలని కోరారు.నిబంధనలు అడ్డువస్తే జర్నలిస్ట్ లను పేదలుగా గుర్తించైనా వారికి ఇంటిస్థలాలు,ఇండ్లు ఇవ్వాలని కూనంనేని ప్రభుత్వాన్ని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి





**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**



**వరంగల్ జిల్లా/నల్లబెల్లి: 26 మార్చి, తరంగాలు:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం నల్లబెల్లి మండలంలోని రామతీర్థం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఏర్పాటు చేసిన భూమి పూజలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. మార్చి 31లోపు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకున్నట్లయితే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి నేరుగా తీసుకురావాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా క్యాప్చర్ చేసి జియో ట్యాగింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వేసవికాలం రావడంతో గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైతే వ్యవసాయ బావులను అద్దెకు తీసుకొని మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ మండలంలోని నరకపేటలోని మిషన్ భగీరథ పంప్ సెట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఇందిరమ్మ హౌసెస్ పిడి గణపతి, తహసీల్దార్ ఉప్పు కృష్ణ, ఎంపీడీఓ నరసింహమూర్తి, మిషన్ భగీరథ ఏ.ఇ,ఏపీఓ వెంకటనారాయణ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**నల్లబెల్లి / మార్చి 26 తరంగాలు:** ప్రభుత్వం నిర్దేశించిన ఇళ్ల నమూనా మేరకు లబ్ధిదారులు ఇంది రమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని కలెక్టర్ సత్య శారద లబ్ధిదారులకు సూచించారు. మొదటి విడతగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం మండలంలోని రామతిర్థం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గ్రౌండింగ్ స్థలాలను కలెక్టర్ బుధవారం పరిశీలించి ముగ్గు కార్యక్రమం లో పాల్గొన్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారుల తో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాల ని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన గృహ నిర్మాణ యాప్‌లో పొందుపరి చే విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుం డా చూసుకోవాలని సంబంధితశాఖ అధికారులను ఆదేశిం చారు. అనంతరం నారక్క పేట గ్రామంలో మిషన్ భగీరథ పంప్ హౌస్ ను సందర్శించి పైపు లీకేజ్ లు ఉంటే వెంటనే మరమ్మత్తు చేయాలని ప్రజలకు నీళ్ళు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో , జిల్లా అధికారులు రాంరెడ్డి, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో , ఎంపీవో, ఏపీవో, ఎస్ ఐ, గ్రామస్తులు పాల్గొన్నారు

# ట్రైనింగ్ సందర్భంగా.. గాలిలో ఢీకొట్టిన ఫైటర్ జెట్స్



పారిస్ తరంగాలు మార్చి 26
శిక్షణ సందర్భంగా విన్యాసాలు నిర్వహిస్తుండగా రెండు ఫైటర్ జెట్ విమానాలు గాలిలో ఢీకొట్టాయి. అయితే పైలట్లు పారాచూట్ల సహాయంతో దూకేశారు. గాయపడిన వారు స్పృహతప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఫ్రాన్స్‌లోని సెయింట్ డైజియర్ ప్రాంతంలోని ఎయిర్ బేస్ సమీపంలో ఈ సంఘటన జరిగింది. రష్యాతో యుద్ధం నేపథ్యంలో ఉక్రేనియన్ పైలట్లకు ఫ్రాన్స్ శిక్షణ ఇస్తోంది. ఇందులో భాగంగా మార్చి 25న ఫ్రెంచ్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన ఆల్ఫా జెట్ విమానాలతో ట్రైనింగ్ జరిగింది.కాగా, గాలిలో విన్యాసాల సందర్భంగా రెండు జెట్ విమానాలు ఢీకొన్నాయి. ఒక విమానం కూలిపోవడంతో మంటలు ఎగసిపడ్డాయి. ఇద్దరు పైలట్లు, ఒక వ్యక్తి పారాచూట్ల సహాయంతో ఆ విమానం నుంచి బయటపడ్డారు. అయితే కిందపడిన వారు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. ఆ ముగ్గురు స్పృహతప్పినట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని చెప్పారు. ఈ సంఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు. మరోవైపు ఫైటర్ జెట్లు గాలిలో ఢీకొన్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.


# నటి ఐశ్వర్యారాయ్ కారుకు ప్రమాదం..



హైదరాబాద్ తరంగాలు మార్చి 26
అందాల తార ఐశ్వర్యారాయ్ కారుకు ప్రమాదం జరిగింది. ముంబైలో లోకల్ బస్సు ఆమె వాహనాన్ని వెనకనుంచి ఢీకొన్నట్టు బాలీవుడ్ షాదీస్ తెలిపింది. దాంతో రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోయినట్టు వెల్లడించింది. ఆ కారులో ఐష్ ప్రయాణించడం లేదని తెలిసింది. ఆమె బాడీగార్డ్స్ కారును అక్కడే వదిలేసి వెళ్లిపోయారని సమాచారం. ఏదేమైనా ఆమె క్షేమంగా ఉండాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో పై చర్యలు తీసుకోవాలి.

-మృతి చెందిన ఒక్కొక్క కార్మికునికి 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి
-తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ల సత్యం



**భద్రాచలం టౌన్, మార్చి 26,తరంగాలు**
ఏజెన్సీ చట్టాల్ని తుంగలో తొక్కి ఇష్టా రాజ్యాంగ బిల్డింగులు కడుతున్న వాటిపై చర్యలు తీసుకోకుండా వ్యవహరించిన భద్రాచలం గ్రామపంచాయతీ ఈవోను సస్పెండ్ చేయాలనీ అంబేద్కర్ యువజన సంఘం ,తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ నిర్మాలను ప్రోత్సహిస్తూ అమాయకులైన కార్మికుల చావుకు కారణమైన ఇఒ పై తగిన చర్యలు తీసుకొని, వెంటనే బాధితులకు ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు.అక్రమ నిర్మాణాలకు పర్మిషన్ ఇస్తున్న గ్రామపంచాయతీ ఇఒ పై చర్యలు తీసుకోవాలని,కార్మికుల మరణాలకి కారుకులైన ఈఓపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.గత కొంతకాలం నుండి భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఆఫ్టర్ బిల్డింగులు నిర్మాణాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులని కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ చర్యలు శూన్యం అని అన్నారు. గ్రామపంచాయతీ ఈవో కు అనేక సందర్భాల్లో దరఖాస్తులు చేసిన పై అధికారులు వచ్చినప్పుడు మొరపెట్టుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ ఫలితంగా భద్రాచలం పట్టణంలో బుధవారం బిల్లింగ్ కుప్పకూలి ఏడుగురు మృతికి కారుకులైన గ్రామపంచాయతీ ఈఓపై సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ


-ఆనాడు మాకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు
-రేవంత్ మంచోడు కాబట్టే..మీరు మాట్లాడుతున్నారు
-అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఘాటు విమర్శలు



హైదరాబాద్ తరంగాలు మార్చి 26
అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఆనాడు విపక్ష సభ్యులను కనీసం మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. అంతేగాకుండా విపక్షమే లేకుండా చేయాలని కుట్ర చేశారని మండిపడ్డారు. తెలంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రశాంతంగా ఫామ్ హౌజ్‌లో ఉన్నారని లేదంటే.. నిన్నటి దాకా ఒక లెక్క ఇప్పటి నుంచి ఒక లెక్క అనేలా పరిస్థితి ఉండేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో 8 వేల హత్యలు.. లక్ష దొంగతనాలు జరిగాయని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన అహంకారంతో సాగిందని.. తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన అధికార దుర్వినియోగానికి ఉదాహరణ అని అన్నారు.పోలీస్ అధికారులు కూడా బీఆర్ఎస్ అధికార దాహానికి బలయ్యారని.. బీఆర్ఎస్ పెద్దలు చెప్పిన అందరి ఫోన్లు ట్యాప్ చేసి ఇప్పుడు ఇబ్బందుల్లో చిక్కుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ చేయించిన పాపాలతో పోలీసులు విదేశాలకు పారిపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పోలీసు వ్యవస్థను దారుణంగా వాడుకుందని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపైనా తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ పీసీసీ పదవిని రూ. 50 కోట్లకు కొన్నడని కోమటి రెడ్డి అన్నాడని కెటిఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపై కోమటి రెడ్డ రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం లేకుండా చేసిన బీఆర్ఎస్.. ఇప్పుడు మాకు నీతులు చెప్తున్నారని ఎద్దేవ చేశారు. ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. మీకు నాయకుడే లేడు.. సభకు రావడమే మానేశారని తెలిపారు. ప్రజల సమస్యలు చెప్పడానికి సభకే రావడం లేదు. రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టి మీరు ఇంకా ఫామ్ హౌస్ లో ప్రశాంతంగా ఉన్నారు. లేకుంటే నిన్నటి నుంచి ఒకలెక్కా.. ఇవాళ్టి నుంచి ఇంకో లెక్క అన్నట్టు ఉండేది.సైరన్ సప్పుడు లెకుండా తిరుగుతున్నారు కాబట్టి వాళ్ళు అంత పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ లీడర్లు అందరి ఫోన్లు ట్యాప్ చేసి అధికార దాహానికి బలై పోయారు. అహంకారంతో సాగింది బీఆర్ఎస్ పాలన.. మేము ఆరుగురం ఉన్నప్పుడు మా గొంతు నొక్కారు. సభ మీ సొంతమా అని అడిగారు. ఇప్పుడు నేను అడుగుతున్న.. సభ మీ సొంతమా మరి.. వచ్చినప్పటి నుండి ఒకటే గొడవ.. మీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.. ఆ టైమ్ ప్రజల కోసం కేటాయిస్తే చాలు అని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.

# త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం

మండుటెండల్లో రాజకీయ నేతలకు పరీక్ష




హైదరాబాద్ తరంగాలు మార్చి 26
త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం సాగుతోంది. అలాగే మంత్రివర్గ విస్తరణ కూడా జరుగనుందని ప్రచారం సాగుతోంది. అనేక హామీలను అమలు చేశామని చెప్పుకుంటున్న అధికార కాంగ్రెస్ స్థానిక ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తం అవుతోంది. మొన్నటి ఫిబ్రవరిలో అని ఊరించారు. బిసి, ఎస్సీ రిజర్వేలషన్లపై హామీలను నెరవేర్చామని అంటున్నారు. పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే ఎన్నికలకు వెళ్లాలని చూస్తోంది. ఇప్పుడు రాజకీయ వాతావరణం తమకు అనుకూలంగా ఉందని అన్ని పార్టీలు భావిస్తున్నాయి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందన్న భావనలో బిఆర్ఎస్, బిజెపి నేతలు ఉన్నారు. అందుకే ఏప్రిల్, మేలో స్థానిక ఎన్నికలు వస్తే ఎదుర్కోవడానికి ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. మండుటెండలు తెలంగాణతో పాటు ఎపిలోనూ వివిధ పార్టీల కార్యకర్త లకు పరీక్ష పెట్టబోన్నాయి. అన్ని పార్టీలు కూడా ఆందోళనలకు సిద్ధం అవుతున్నాయి. స్థానపిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో అందుకు అనుగుణంగా రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. ఇందుకోసం వివిధ కార్యక్రమాలను రూపొందించుకుంటున్నాయి. వచ్చే నెలలో బిఆర్ఎస్ వార్షికోత్సవం ఉంది. అలాగే కెటిఆర్ పాదయాత్రను ప్రకటించారు. కాంగ్రెస్ కూడా ప్రజల్లోకి వెళ్లాలని యోచిస్తోంది. ఎపిలో టిడిపి కూడా అసెంబ్లీ సమావేశాలు ముగియడంతో పలు కార్యక్రమాలు చేయనుంది. ఈ క్రమంలో పార్టీల్లో ఉన్న కార్యకర్తలంతా ఎండల్లో పడి పోరాడాల్సి ఉంటుంది. ఎండలు ఆందోళనకరంగా పెరుగుతున్న దశలో పార్టీల కార్యక్రమాలుమరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రజలు ఇంటిపట్టున ఉండి దూరంగా ఉందా మనుకున్నా రాజకీయాల కారణంగా బయటకు రాక తప్పని పరిస్థితులు వస్తున్నాయి. వరుస ఆందోళనతో అధికార పార్టీతో పాటు అనేక పార్టీల కార్యకర్తలు నానాయాతన పడుతున్నారు. మార్చి ఎండలే కదా అని సర్దుకున్నా ఇప్పుడు మండుటెడల్లో ఆందోళనలకు దిగాల్సి వస్తోంది. ఎక్కడ వెనకబడి పోతామో అన్న భయంతో నేతలు కార్యకర్తలను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. దీనికితోడు రేపటి రాజకీయ పోరాటాలకు ఇప్పటి నుంచే అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాలు రూపొందిస్తున్నాయి. అన్ని పార్టీలు మళ్లీ పోటీకి సమాయత్త మవుతున్నాయి. స్థానిక గెలుపు గుర్రాలను బరిలో దించి పాగా వేసేందుకు వ్యూహారచన చేస్తున్నాయి. ఇప్పటి నుంచే పట్టుపెంచు కునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు ఎవరికి వారు అంచనాలు వేస్తున్నారు. ఆయా పార్టీల అధిష్ఠానాలు రాబోయే ఎన్నికలపై ప్రత్యేక దృష్టిపెట్టాయి. మరోవైపు ఎండలతో కార్యకర్తలు వాపోతున్నారు. వేసవిని తలచుకుంటేనే భయం వేస్తోందని అంటున్నారు. మొత్తంగా రాజకీయాపార్టీలు తమాందోళనా కార్యక్రమాలతో ఎండలకు మించి పరీక్ష పెడుతున్నాయి. మళ్లీ పార్టీల హడావిడితో తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే ఎన్నికల వేడి మొదలు కానుంది. సర్పంచ్ ఎన్నికలంటే జిల్లాల్లో రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కుతోంది. వామపక్ష నేతలు కూడా మెల్లగా తమ గళాన్ని పెంచారు. ఒకేసారి అన్ని పార్టీలు రోడ్లపైకి వస్తుండడంతో రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి.

# ఇసుక అక్రమ రవాణాకు చెక్



కరీంనగర్, తరంగాలు మార్చి 26
ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై దొంగతనం కేసులు నమోదు చేస్తామని మైనింగ్ అధికారులు స్పష్టం చేశారు. పట్టుబడిన వాహనాల డ్రైవర్లు, యజమానులపై కూడా కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇసుకను అక్రమంగా నిల్వ చేయొద్దనీ, అలా చేస్తే సంబంధిత భూ యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఇసుక రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి, ఇసుక నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గతంలో ఇసుక నిల్వలపై గడ్డి కప్పి ఉంచేవారని, ప్రస్తుతం ఎవరికీ అనుమానం రాకుండా ఇసుకపై ఎర్రమట్టి నింపుతున్నారని చెప్పారు. స్పెషల్ బ్రాంచ్, టాస్క్‌ఫోర్స్, క్యూఆర్‌టీ విభాగాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఇసుక అక్రమ రవాణాపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు

# దారుణం.. 8 ఏండ్ల చిన్నారిపై లైంగికదాడి



హైదరాబాద్ తరంగాలు మార్చి 26
మహిళలపై, బాలికలపై జరుగుతున్న లైంగికవేధింపుల ఘటనలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. మనుషులు రోజు రోజుకు విచక్షణ కోల్పోయి.. మృగాళ్ల ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన, పోలీసులు ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా, కామాంధుల ఆకృత్యాలకు అడ్డుకట్ట పడట్లేదు. ఈ క్రమంలో ఏపీలోని విశాఖ జిల్లాలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 ఏండ్ల చిన్నారిపై ఓ కీచకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. పలుమార్లు ఆ చిన్నారిని లైంగిక వేధింపులకు పాల్పడినట్టు సమాచారం. ఈ క్రమంలో బాలిక తల్లిదండ్రులు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం బయటకు వచ్చింది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.